


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

"మనం పోరాటం చేద్దాం. అన్నిశక్తులూ కూడదీసుకుని పోరాడుదాం. శ్రీరాముడు శక్తి లేక కాదు అందరి సాయం తీసుకున్నది. నాడు ఉడతల సాయం కూడా తీసుకున్నాడు శ్రీరాముడు." జగన్ రెడ్డి నైతికంగా పతనం అయ్యాడు. ఎప్పుడో ఓడిపోయాడు. ఇంకా బుకాయిస్తే జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడు

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# రాజకీయ రౌడీయిజాన్ని భూస్థాపితం చేస్తా!

**- చంద్రబాబు వెల్లడి**



- నాడు ఫ్యాక్షన్‌ను, మతఘర్షణలను అణచివేశాం
- అత్యధికంగా విద్యావంతులకు టిక్కెట్‌లు ఇచ్చింది టిడిపి
- న్యాయం మాట్లాడితే వైసీపీ వారికి తప్పని తిప్పలు
- అడ్వకేట్‌ల పోరాట ఫలితంగానే 41ఏ నోటీసులు
- టిడిపి లీగల్ సెల్ సమావేశంలో చంద్రబాబు దిశానిర్దేశం

"పొలిటికల్ రౌడీయిజాన్ని అణగదొక్కటం నాకు పెద్ద లెక్క కాదు. పొలిటికల్ రౌడీయిజాన్ని భూస్థాపితం చేస్తా" అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తీవ్రవాదులను, ఫ్యాక్షనిస్ట్ లను, మత ఘర్షణలను అణచివేసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ నేతల ఆరాచాకలకు వడ్డీతో సహా చెల్లిస్తాం. తప్పు చేసిన ప్రతి అధికారిని బోను ఎక్కించటం ఖాయం అని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగం విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు హాజరయ్యారు. న్యాయవాదులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ వైసీపీ పై పొలిటికల్ ఫైట్ తో పాటు న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అధికార దుర్వినియోగాన్ని న్యాయ్వాదులు అడ్డుకోవాలని సూచించారు. ప్రభుత్వ అక్రమ కేసుల నుంచి నాలుగేళ్లుగా టిడిపి నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్న న్యాయవాదులను చంద్రబాబు అభినందించారు. స్వాంత్రోద్యమంలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారన్నారు. ధనవతులు కాదు, విద్యావంతులు రాజకీయాలలోకి రావలనే టిడిపి సిద్ధాంతానికి అనుగుణమా ఎంతోమంది నాయకులు వచ్చారని చెప్పారు. 20మంది

11లో

# ఓసీ పేదలకూ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి

**- నారా లోకేష్ హామీ**

- ఉద్యోగాల కోసం జరిగే వలసలు అరికడతాం
- 2025 జనవరి నుంచి ఏటా జాబ్ క్యాలెండర్
- పుంగనూరుకు పరిశ్రమలు ఎందుకు రాలేదు
- జె టాక్స్ భయంతో తరలిపోతున్న పరిశ్రమలు
- యువతతో లోకేష్ ముఖాముఖీ



టిడిపి అధికారంలోకి రాగానే బడుగు, బలహీన వర్గాలతో పాటు ఓసీలలో పేదలకూ కార్పొరేషన్‌ల ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం కల్లూరులో యువతతో శనివారం లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పలు అభిప్రాయాలూ వెల్లడించారు. వాటిపై లోకేష్ స్పందిస్తూ ఉద్యోగాల కోసం యువత పక్కరాష్ట్రాలకు వలస వెళ్ళటాన్ని టిడిపి అధికారంలోకి రాగానే అరికడతామని చెప్పారు. విభజన జిల్లాల ప్రాతిపదికన ఒక్కొక్క జిల్లాకు ఒక్కొవిధమైన ప్రాధాన్యత కల్పించి, తదనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. 2025 జనవరి నుంచి ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రయివేటు, ప్రభుత్వ, స్వయం ఉపాధి రంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఏ పార్టీ ప్రభుత్వం, ఏ పార్టీ ఎంఎల్‌ఏ తమకు న్యాయం చేస్తాడో యువత ఆలోచించాలని కోరారు. కుప్పం, పలమనేరు లకు పరిశ్రమలు వచ్చినా, పుంగనూరుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దీన్నిబట్టి ఇక్కడి ఎంఎల్‌ఏకు ప్రజలపట్ల ఎంత చిన్న చూపు వున్నదో అర్థమవుతుందని చెప్పారు. అక్రమకేసులకు ఎవరూ భయపడవద్దని, టిడిపి అధికారంలోకి రాగానే వాటన్నింటిని రద్దుచేసి, పోరాడిన యువతకు పెద్దపీట వేస్తామని వెల్లడించారు. రాష్ట్రంతో జగన్ మూడుముక్కలాట ఆడుతున్నాడని చెప్పారు. ఏ సంస్థకూ రాష్ట్రంపై నమ్మకం కుదరటంలేదన్నారు. ఇదే పరిస్తితి కొనసాగితే ఎపి యువత చిరునామా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు లేదా ఉత్తరప్రదేశ్ అయ్యే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యువత కోసమే తాను 34 రోజులుగా పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. జగన్ సిఎం అయినప్పటినుంచి పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేస్తున్నదని విమర్శించారు. యువతకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీఎపి నుంచి

11లో



అది ఎగ్జిబిషనో,గుడారాల పండగో కాదురా! ప్రపంచ ప్రసిద్ధ గ్లోబల్ సమ్మిట్.

# నేనెందుకు వైసీపీ ఎంఎల్‌ఏ బూట్లు నాకాలి?

**రజక మహిళ మునిరాజమ్మ ఆవేదన**

- నేను చాకలిదాన్నే.. ఎక్కడకు వచ్చానో చూడండి
- అక్కా.. అంటూ లోకేష్ ధైర్యం చెప్పారు
- చదువులేక పోయినా 5 భాషలు మాట్లాడుతా
- శ్రీకాళహస్తికే వస్తున్నా.. ఎవరు అడ్డుకుంటారో రండి



"చాకలిదానివి..నీకెందుకే టిఫిన్ బండి. ఎక్కడికోవెళ్లి గుడ్డలు ఉతుక్కోని ఎవడితోనో ఉండక అంటూ నీచాతినీచంగా మాట్లాడారు. నువ్వు వెంటనే ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డిని కలిసి, ఆయన కాళ్లపై పడి క్షమాపణ అడగాలి. ఆయన బూట్లు నాకాలి. అని తనను దారుణంగా అవమానించినట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన మునిరాజమ్మ

11లో

చైతన్యరథం

# పుంగనూరులో రెండోజూ యువనేతకు నీరాజనాలు



పుంగనూరు నియోజకర్గం పులిచర్ల మండలంలో అడుగడుగునా ప్రజల నీరాజనాల నడుమ ముందుకు సాగింది. కొక్కువారి విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. కొక్కువారిపల్లిలో గ్రామస్తులు, పార్టీనేతలు భారీ గజమాలతో యువనేతకు స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చెందిన మత్స్యకారులు యువనేతకు వల, బుట్ట బహుకరించారు. మిల్లుమీద రాచపల్లి గ్రామం వద్ద యువనేతకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. చిన్ననగిరి గ్రామంలో మహిళలకు యువనేత హారతులు పట్టారు. దేవళం పేట గ్రామంలో లోకేష్ ను తమ గ్రామంలోకి ఆహ్వానిస్తూ పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొట్టారు. తుడుంవారిపల్లిలో బిసి నాయకులు యువనేతను కలిసి వినతిపత్రం సమర్పించారు. కల్లూరు శివార్లలో భోజన విరామ సమయంలో యువతతో ముఖాముఖి నిర్వహించి వారి



సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం మైనారిటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నేతల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న మిస్బా తల్లిదండ్రులు యువనేతను కలుసుకున్నారు.. కల్లూరులో నారా లోకేష్ కి టిడిపి కార్యకర్తలు, నాయకులు. పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. లోకేష్ ని చూడటానికి ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరికాసేపట్లో కల్లూరులో లోకేష్ పర్యటన మొదలవుతుందనగా కల్లూరులో మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు దగ్గరుండి దుకాణాలు మూయించారు. చెరుకువారిపల్లి, దిన్నె బెస్తవారిపల్లి, అయ్యవాండ్లపల్లి మీదుగా జ్యోతినగర్ విడిది కేంద్రానికి పాదయాత్ర చేరుకుంది.

**జాబితాలో పేరున్నా ఇల్లు ఇవ్వలేదు!**

**షేక్ మల్లికా బాను (కల్లూరు గ్రామం)**

ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఇచ్చే సమయంలో దరఖాస్తు చేసుకోగా, అర్హుల జాబితాలో కూడా నాపేరు ఉంది. టిడిపికి చెందిన దాన్నినే కారణంపై నాకు ఇల్లు మంజూరు ఇవ్వలేదు. పెన్షన్ కూడా నిలిపివేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇల్లు ఇచ్చి, పెన్షన్ మంజూరు చేయండి.

**పుంగనూరుకు శనిలా దాపురించిన పెద్దిరెడ్డి!**

**టిడిపి వచ్చాక మైనారిటీల సంక్షేమానికి చర్యలు**

**మైనారిటీలను వేధించే వారిపై జ్యుడీషియల్ విచారణ**

**మైనారిటీలతో సమావేశంలో యువనేత నారా లోకేష్**

పుంగనూరుకు పాపాల పెద్దిరెడ్డి శనిలా దాపురించాడు. పేదవాళ్లు చదవకూడదు, తప్పులను నిలదీయకూడదు, ఉద్యోగాలు చేయకూడదు, అభివృద్ధిలోకి రాకూడదనే



దురుద్దేశంతో బెదిరింపు, కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాడని టీడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పుంగనూరు నియోజకవర్గం కల్లూరు ముస్లిం మైనారిటీతో యువనేత లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దిరెడ్డి ఈ నియోజకవర్గానికి ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదు. టీడీపీ పాలనలో నేను మంత్రిగా ఉన్నప్పుడు రూ.100కోట్లు పుంగనూరు అభివృద్ధికోసం ఇస్తే కనీసం వాటిని వినియోగించకుండా పనులకు అడ్డుపడ్డాడు. కేవలం తాను ఇచ్చిన పప్పు బెల్లాలు మాత్రమే తీసుకుని పేదవాడు పేదరికంలోనే మగ్గిపోవాలి అనే విధంగా పెద్దిరెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఖబరస్తాన్ ఆస్తుల దోపిడీలు, వక్ఫ్ బోర్డు ఆస్తుల కబ్జాలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తెస్తాం. ఈ ప్రాంతంలో ఉన్న అవకాశాలను బట్టి జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీలు తెచ్చేందుకు ప్రయత్నిస్తాం.



**జగన్ పాలనలో మైనారిటీలపై పెరిగిన వేధింపులు**

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మైనారిటీల సంక్షేమాన్ని గాలికొదిలేశాడు. వైసీపీ నాయకులు తమ జేబులు నింపుకోవడం తప్ప, రాష్ట్ర ప్రజల సమస్యల్ని పట్టించుకోవడం లేదు. మైనారిటీలను వేధించి ఆత్మహత్యలు చేసుకునేలా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. కొంత మంది మైనారిటీలను దారుణంగా చంపేశారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఒక్క పుంగనూరులోనే 12మంది మైనారిటీలపై అక్రమ కేసులు పెట్టారు. మైనారిటీలను దారుణంగా చంపేస్తున్నా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా కనీసం నోరు మెదపలేని పరిస్థితిలో ఉన్నాడు. టిడిపి వచ్చాక యథావిధిగా మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక మైనారిటీల సంక్షేమాన్ని గతంలో అమలు చేసిన విధంగా యథావిధిగా కొనసాగిస్తాం. పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరేయండి..మీకు నిజమైన అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసి చూపిస్తాం. పుంగనూరు ప్రజలు ఉద్యోగాలు కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తాం. బీడీ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక తోడ్పాటునందిస్తాం. భవన నిర్మాణరంగం కార్మికులకు గత పాలనలో అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తాం. జగన్ రెడ్డి దోచుకున్న కార్పొరేషన్ నిధులను వెనక్కి తీసుకొచ్చి, వాటిని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాం. మైనారిటీల వేధించిన అధికారులపై జ్యుడీషియల్ విచారణ మైనారిటీలను అక్రమ కేసులతో ఇబ్బందిపెట్టే అధికారుల తోలు తీస్తాం..వాళ్లపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి వాళ్లను సర్వీస్ నుండి తొలగిస్తాం.. అవసరమనుకుంటే జైలుకు కూడా పంపుతాం. అక్రమ కేసులు అన్నింటినీ కొట్టేస్తాం. వైసీపీ నాయకుల బెదిరింపులకు, అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దు. మీకు అండగా నేనుంటా. అవసరమైతే లాయర్లను మేం మీకు అందుబాటులో ఉంచుతాం. మీ హక్కుల కోసం మీరు పోరాడండి...మీ పోరాటానికి మా సంపూర్ణ మద్దతు, సహకారం ఉంటుందని హామీ ఇస్తున్నా. కార్యక్రమం ప్రారంభంలో ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి లోకేష్ ను ఆశీర్వదించారు. మైనారిటీ మహిళ యువతనేతకు రక్షాబంధన్ కట్టి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్



మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీలు పడుతున్న ఇబ్బందులు, కష్టాలు చూసి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. గత నాలుగేళ్లలో ఏపీకి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేని వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తుండడంతో పొలిటికల్ స్టంట్ లో భాగంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ను పెట్టారు. జగన్ రెడ్డి మాయమాటలకు మైనారిటీలెవరూ మోసపోవద్దు.



టీడీపీని గెలిపించుకుని..మైనారిటీల సమస్యల్ని పరిష్కరించుకుందాం.

**మైనారిటీలతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**ఫిరోజ్:** మా ప్రాంతంలో వైసీపీ వాళ్లు చేస్తున్న దోపిడీలు, అక్రమాలపై మేం ప్రశ్నించాం. ఏడుగురు మైనారిటీ యువకులపై మంత్రి పెద్దిరెడ్డి అక్రమ కేసులు పెట్టి, మాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. జైల్లో 21రోజులు పెట్టారు. నేను కువైట్ లో ఉద్యోగం చేసేవాడిని. నా పాస్ పోర్టు కూడా రద్దు చేశారు. నన్ను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

**అష్రఫ్ అలీ:** మా పిల్లలు చదువుకునేందుకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలి.

**బాషాజీ:** జంగవారిపల్లి పంచాయతీలో షాదీఖానా నిర్మాణానికి గత నాలుగేళ్లుగా పదిసార్లు కొబ్బరికాయలు కొట్టి ఆపేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు షాదీఖానా నిర్మించండి. మా పిల్లలకు చదువు నేర్పించే హజరత్ పక్క రాష్ట్రం నుండి వస్తారు. అతను ఉండడానికి ఓ ఇల్లు లేదు. సదుపాయాలు లేవు. వాటిని కూడా ఏర్పాటు చేయాలి.

**ఖాసిం:** ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పనులులేవు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆదుకోండి.

**అబుబకర్:** బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించండి. ఏమైనా కంపెనీలు, ఫ్యాక్టరీలు తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పించండి.

**వలి:** మదర్సాలకు ప్రభుత్వం వచ్చాక ఆర్థిక తోడ్పాటునందించండి.



# రాజకీయ రౌడీయిజాన్ని భూస్థాపితం చేస్తా!



(మొదటిపేజి తరువాయి)

వైద్యులు, 8మంది ఇంజినీర్లు, 125మంది పట్టభద్రులు, 28మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ లతో పాటు ఏకంగా 47మంది అడ్వకేట్ లకు అప్పుడు టిడిపి టిక్కెట్ లు కేటాయించిందని వివరించారు. యనమల, బాలయోగి, ఎర్రంనాయుడు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నక్కా ఆనందబాబు వంటి న్యాయవాదులు పార్టీలో వున్నారని, కనకమేడల రవీంద్రకుమార్ ఎంపీగా వున్నారని చెప్పారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడూ రాష్ట్రంలో ఇంతటి దారుణ పరిస్థితులు చూడలేదన్నారు. వైసీపీ అరాచకాలతో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని చెప్పారు. తూర్పుగోదావరిలో ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం, పల్నాడులో టిడిపి కార్యకర్త చంద్రయ్య హత్యలు ప్రస్తుత పరిస్థితికి దర్పణం పడుతున్నాయన్నారు. అచ్చేన్నాయుడు అరెస్ట్ తో అరాచకాలు మొదలు పెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్వకేట్ల చొరవ కారణంగానే కేసుల విషయంలో 41ఎ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు చెప్పారు. టీడీపీ వారే బాధితులు, వారిపైనే తప్పుడు కేసులు. ఇలాంటి నీచ రాజకీయం నేనెప్పుడూ చూడలేదు. ఎన్నిచేసినా అంతిమ విజయం టీడీపీదే అని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో ఊరికో సైకో తయారయ్యాడని, ఆవేదనతో ఎవరైనా వైసీపీ నేతలు నిజం మాట్లాడినా వారిపైనా కేసులు పెడుతున్నారని, అందుకు రఘురామరాజు, సుబ్బారావు గుప్తా ఉదంతాలే నిదర్శనమన్నారు. తన సభలకు పోలీసు రక్షణ లేదని చెప్పారు. జీవో నంబరు 1 తో అడ్డుకోవాలని చూశారన్నారు. యువగళం పాదయాత్రలో మూడురోజులకొక కేసు పెడుతున్నారని చెప్పారు. బ్రిటీష్ హయాంలోనూ ఇంత దారుణమైన పరిస్థితులు లేవన్నారు. సమాజంలో జరిగే అన్యాయాలపై అడ్వకేట్ లు గట్టిగా పోరాడాలి అని పిలుపునిచ్చారు. మీ క్లయింట్ లను కాపాడేందుకు ఎంతదూరం అయినా వెళ్లవచ్చని సూచించారు. ఒక సందర్భంలో వైఎస్సార్ తాను ఒక అంశలో ప్రశ్నించారాని, గెటవుట్ అని నా హక్కుల గురించి చెప్పి బయటకు పంపించానని చంద్రబాబు గుర్తు చేశారు. వైఎస్సార్ తనపై ఎన్ని కేసులుపెట్టినా, తప్పు చేయనందునే అన్నింటిని ఎదుర్కొన్నానని చెప్పారు. ఆర్కిటెక్చర్ డైజెస్ట్ అనే మ్యాగజైన్ ప్రపంచంలోని గొప్ప నగరాలపై ప్రచురించిన కథనంలో అమరావతి కి 6వ స్థానం దక్కిందన్నారు. మనం శాశ్వతం కాదు. కానీ రాష్ట్రం శాశ్వతం అనే ఉద్దేశంతోనే పనిచేశామని వెల్లడించారు. సింగపూర్ నిజాయితీగా వుండే దేశం. అక్కడ కారు డ్రైవర్ టిప్ కూడా తీసుకోరు. అమరావతి విషయంలో అటువంటి దేశంపై, ప్రపంచంలోనే అవినీతిపరుడైన జగన్ ఆరోపణలు చేశాడని విమర్శించారు.

ప్రజల తరపున పోరాడేందుకు టిడిపి సిద్ధంగా వుంది. వారికి అడ్వకేట్ లు అండగా నిలవాలి అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. టిడిపి కి అండగా వున్న న్యాయవాదులందరికీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కోర్టు, నియోజకవర్గం వారీగా లీగల్ సెల్ కమిటీలు వేసుకోవాలని సూచించారు. తాను ఎన్నోసార్లు నామినేషన్లు వేసినా అడ్వకేట్ లే అన్నీ చూసుకునేవారన్నారు. అయితే ఇప్పుడు ఎన్ని కేసులు వున్నాయో చూసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. యువగళం లో 12 కేసులు పెడితే వాటిలో 9 కేసులు పోలీసులే పెట్టారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలోనూ అక్రమాలకు తెరతీసారన్నారు. డాక్యుమెంట్ లు ఫోర్జరీ చేసి గ్రాడ్యుయేట్ ల పేరుతో దొంగఓట్లు తయారు చేశారని చెప్పారు. ఆ విధంగా దొంగ సర్టిఫికేట్ తో ఓటు నమోదు చేసినవారిని, ఓటువేసిన వారిని జైలుకు పంపవచ్చన్నారు. పట్టభద్రుల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సజావులా జరిగేలా చూడాలని చెప్పారు. తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రయివేటు కేసులు వేయాలన్నారు. నియోజకవర్గ నాయకులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, పార్టీ అనుబంధ విభాగాలన్నింటిలో లీగల్ సెల్ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. 175 నియోజకవర్గాలకు ఒకరు నుంచి ముగ్గురు అడ్వకేట్ లతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని, తటస్థంగా వుండే అడ్వకేట్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. అడ్వకేట్ లు న్యాయం కోసం పనిచేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

---

# నేనెందుకు వైసీపీ ఎంఎల్ఏ బూట్లు నాకాలి?

(మొదటిపేజి తరువాయి)

అనే రజక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కొద్దిరోజుల క్రితం కలిసిన మునిరాజమ్మపై వైసీపీ నాయకులు కక్షసాధింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆమెకు జీవనోపాధిగా వున్న టిఫిన్ ల బండిని ధ్వంసం చేయటం, ఒక దేవాలయంలో పనిచేస్తున్న ఆమె భర్తను ఉద్యోగం నుంచి తొలగించటం, ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించటం వంటి దురాగతాలకు పాల్పడిన మునిరాజమ్మ సర్వస్వాన్ని కోల్పోయినప్పటికి క్షమాపణ చెప్పేది లేదంటూ ధైర్యంగా లోకేష్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అదే క్రమంలో శనివారం పార్టీ అధినేత చంద్రబాబు వద్ద తనకు అన్యాయాన్ని వివరించారు. ఆమె పరిస్థితి చూసి చలించిన చంద్రబాబు ఆమెకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించటంతో పాటు ఆమెకు పార్టీ అండగా వుంటుందని చెప్పారు. తనకు జరిగిన అన్యాయాన్ని మునిరాజమ్మ శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాకు వివరించారు.

మునిరాజమ్మకు జరిగిన అన్యాయం ఆమె మాటల్లోనే ...

**నేను, నాకుటుంబం ఏం తప్పుచేశామని ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డి బూట్లునాకాలి?**

"యువగళం పాదయాత్రలో భాగంగా లోకేశ్ గారు నావద్దకు వచ్చినప్పుడు నాబాధలు, కష్టాలు, ఈ ప్రభుత్వంలో అధికారులు లంచాలకోసం జనాన్ని పీక్కుతింటున్న వైనాన్ని ఆయనతో చెప్పుకున్నాను. అదేసమయంలో వారితో జరిగిన సంభాషణల్ని మీడియావారు తమకు చెప్పమనికోరితే, వారితో కూడా నాబాధలు పంచుకున్నాను. ఆసందర్భంలో లంచం కోసంనన్ను, నాకుటుంబాన్ని అధికారులు వేధించిన తీరుని కూడా మీడియావారితో పంచు కున్నాను. తాను నోరుతెరిచానన్న అక్కసుతో, ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డిని ప్రశ్నించాన న్న అహంకారంతో కొందరు వైసీపీనేతలు నా ఇంటిపైకి మనుషుల్ని పంపించారు. రోడ్డు పక్కన టిఫిన్ బండి పెట్టుకొని బతికే నావద్దకు వచ్చిన కొందరు వైసీపీ మహిళానేతలు, నా బండివద్దకు వచ్చి, టిఫిన్ పెట్టమని అడిగి, పెట్టినవెంటనే దానిలో పురుగులున్నాయి, బొద్దింకలున్నాయని నాపై అన్యాయంగా దాడికి పాల్పడ్డారు. అకారణంగా నా టిఫిన్ బండిని పడేసి, అడ్డుకోబోయిన నాభర్తను కూడా చావగొట్టారు. ఆ సమయంలో నాపై దాడికి పాల్పడ బోతే, స్థానికులు నన్నుపక్కకు తీసుకెళ్లి ఒక ఇంట్లోదాచారు. నాపై దాడిజరిగినప్పుడు పోలీసులకు ఫోన్ చేస్తే, సీఐ లైన్లోకి వచ్చి నీపై దాడిచేసినవారిని గుర్తించగలవా, నీవద్ద ఏమైనా ఫోటోలు, వీడియోలు ఉన్నాయా అన్నారు. అవేవీ లేవనిచెప్పడంతో, మరోసారి వస్తే తమకు చెప్పాలంటూ ఫోన్ పెట్టేశారు. నాపై, నా కుటుంబంపై దాడిచేసి, నన్ను, నాభర్తను కొట్టి, తిరిగి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నాపైనే తప్పుడు కేసులు పెట్టారు. నా వద్దఉన్న టిఫిన్ తిని వారి ఆరోగ్యం దెబ్బతిన్నదని తప్పుడుకేసులు పెట్టారు. తరువాత ఒకబ్బాయి నీపై పెట్టినకేసుల్ని కోర్టులో విచారిస్తారని చెప్పాడు. తరువాత మరలా ఫోన్ చేసి, ఈరోజు నీ టిఫిన్ అంగడే పగిలింది..రేపు నీగుడ్డలు ఊడదీస్తాం.. ఎవడు అడ్డుస్తాడో చూస్తామన్నారు. దాంతో నాకుకోపంవచ్చి, నాగుడ్డలు ఇక్కడకాదు..కాళహస్తిలో ఊడదీయండి.. తీసేమగాళ్లు ఎవరో రండి అన్నాను. దాంతో మరింతకోపోద్రిక్తులై నన్నుఅనరాని మాటలన్నారు. నాకులంపేరుతో దూషించారు. చాకలిదానివి..నీకెందుకే టిఫిన్ బండి.. ఎక్కడికోవెళ్లి గుడ్డలు ఉతుక్కోని ఎవడితోనో ఉండక అంటూ నీచాతినీచంగా మాట్లాడారు. నువ్వు వెంటనే ఎమ్మెల్యే మదుసూ దన్ రెడ్డిని కలిసి, ఆయనకాళ్లపై పడి క్షమాపణ అడగాలని, ఆయన బూట్లునాకాలని నన్నుఅవమానించారు. వారిమాటలువిన్న మాఆయన విషయం పెద్దది అయ్యేలా ఉందని ఎమ్మెల్యేమనుషులతో మాట్లాడానికి వెళ్తే, అక్కడే ఆయన్ని తిట్టి, ఆయన ముందే నన్నునావ్యక్తిత్వాన్ని కించపరుస్తూ దారుణంగా సభ్యసమాజం తలదిం చుకునేలా జనం మధ్యలోనే దూషించారు. జరిగిందంతా తెలుసుకున్నాక కొందరు టీడీపీనేతలు నావద్దకు వచ్చిధైర్యంచెప్పారు. తిరుపతి మహిళానేత చక్రాల ఉష నాకుఫోన్ చేసి, తెల్లారాక పార్టీ కార్యాలయానికి రమ్మనిచెప్పింది. అక్కా నాకుభయం, నేనురాలేను అన్నాను. ఎలాగోలా పార్టీకార్యాలయానికి వెళ్లాలని అంటే, నాతమ్ముడు కత్తి ముందుపెట్టుకొని, బండిమీద నన్ను కూర్చోబెట్టుకొని పార్టీ కార్యాలయంలో వదిలిపెట్టాడు. అక్కడినుంచి నన్ను తీసుకెళ్లి కాళహస్తి ఇన్ ఛార్జ్ సుధీర్ రెడ్డిగారి ఇంటికి పంపించారు. అక్కడ నాకు ధైర్యంచెప్పి, నా కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. తరువాత లోకేష్ గారివద్దకు తీసుకెళ్లారు. ఆయన అక్కా నీకు నేనున్నాను. మనపార్టీ అధికారంలోకి వచ్చేవరకు నీకుటుంబానికి ఏ సమస్యా రాకుండా చూసుకుంటాను. నువ్వుతినే ప్రతి బియ్యపు గింజా ఈ తమ్ముడు నీకు పంపిస్తాడు, నీ బిడ్డల్ని చదివిస్తాను అని చెప్పారు. ఆయన మాటలువినగానే నాకు ఏడుపు ఆగలేదు. లోకేశ్ గారిని కలిశాక, నన్ను పట్టుకోవడానికి పోలీసులు చిత్తూరు జిల్లా మొత్తం తిరిగారు. మా బంధువులు, చుట్టాలను కూడా వేధించారు. నేను, నాకుటుంబం సురక్షితంగా సుధీర్ రెడ్డి గారి వద్దే ఉన్నాము. నేను, నాకుటుంబం ఏం తప్పుచేశామని ఎమ్మెల్యే బూట్లునాకాలి?

**కాళహస్తికి వస్తున్నా... అడ్డుకుంటారా?**

నేను కాళహస్తి వస్తున్నా, గుడ్డలు ఊడదీస్తామన్నవాళ్లు వచ్చి నన్ను అడ్డుకోవచ్చు

నేడు చంద్రబాబుగారిని కలవడానికి వచ్చాను. ఆయన నాకుధైర్యంచెప్పారు. నాపై దాడిజరిగి నప్పుడు, వైసీపీవాళ్లు నా ఇంటిపైకి వచ్చినప్పుడు టీడీపీవాళ్లు ఎవరూరాలేదన్న బాధతో అప్పుడు వారిని మాటలన్నాను. దానికి వారు చిన్నబుచ్చుకున్నారని తెలిసింది. వారు నా వాళ్లు, వారిని బాధపెట్టాలని నేను అనలేదు. ఆడబిడ్డకు అన్యాయంజరిగితే రాలేదన్న బాధలోఉండి మాట్లాడాను. నా మాటలువారిని గాయపరిస్తే, మనస్ఫూర్తిగా టీడీపీ జాతీయ కార్యాలయం నుంచే క్షమాపణలు అడుగుతున్నాను నేను తప్పుచేయను. నన్ను ఎవరైనా ఏమైనా అంటే ఊరుకోను. ముందునుంచీ కష్టాన్నినమ్ముకొనే బతుకుతున్నాను. నా ఇంట్లో ఉండటానికి నేను తిరిగి కాళహస్తి వెళ్తున్నాను. నా గుడ్డలు ఊడదీస్తాం. నన్ను అదిచేస్తాం. ఇది చేస్తాం అన్నవారు ఎవరైనా రావచ్చు. నాకు చదువురాదు. నా తల్లిదండ్రులు ఇచ్చిన ధైర్యం మాత్రమే ఉంది. ఆ ధైర్యంతోనే కాళహస్తికి వస్తున్నా. ఎమ్మెల్యే బూట్లునాకాలి..లేకపోతే నన్ను చంపేస్తాం అన్నవారు వచ్చి నన్ను అడ్డుకోవచ్చు. నాకుటుంబాన్ని పోషించుకోవడానికి టిఫిన్ బండిపెట్టుకుంటే, అదితప్పా? చాకలి దానివి నీకెందుకు అన్నారు. చాకలిదాన్నే, ఎక్కడికి వచ్చానో చూడండి. ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డి నన్ను చాకలిది అన్నాడు. దానెక్కచాకలిది. ఎన్ని మాట్లాడుతుందిరా అని ఆయన పక్కనుండే వాడు అన్నాడు. నేను చదువుకోకపోయినా 5భాషలు మాట్లాడగలను. పుట్టినప్పటినుంచీ నేను తెలుగుదేశమే. మదుసూదన్ రెడ్డి నీకు, నీదిక్కుమాలిన రాజకీయాలకు ఒకదండం."

చైతన్యరథం

# ఓసీ పేదలకూ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి

(మొదటిపేజి తరువాయి)

తెలంగాణకు తరలివెళ్లిందని చెప్పారు. అక్కడ లక్షమందికి ఉద్యోగాలు కల్పించి, తాజాగా కర్నాటక తో ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. శ్రీ సిటీ లోని షావోమి సెల్ కంపెనీ ని టిడిపి హయాంలో స్థాపిస్తే దానిని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. జె టాక్స్ కోసం వేధించి ఒక్కో సంస్థను రాష్ట్రం నుంచి తరిమేస్తున్నదని ఆరోపించారు. ఈ విధమైన పరిస్థితులు పోవాలంటే తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, అందుకు యువత సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**చంద్రబాబు తోనే భవిష్యత్: చల్లా రామచంద్రా రెడ్డి**

చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడే యువత భవిష్యత్ బాగుపడుతుందని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో 40వేల కంపెనీలు రాష్ట్రానికి వచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. జగన్ పాలనలో యువతకు ఉద్యోగాలు పోయి పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 4 సంవత్సరాలుగా యువత భవిష్యత్ అంధకారంలో వుందన్నారు. అందుకే నారా లోకేష్ యువగళం చేపట్టారన్నారు.

**యువతతో లోకేష్ ముఖాముఖీ**

**కుమార్:** నేను రైతును. ఉద్యోగాలు లేక వ్యవసాయం చేస్తుంటే ఇదీ నష్టదాయకంగానే ఉంది. మమ్మల్ని మీరు ఏవిధంగా ఆదుకుంటారు?

**లోకేష్:** చంద్రబాబు వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలను పెద్దఎత్తున ప్రోత్సహించారు. రైతులకు విత్తనాలు నుండి పంట రవాణా చేసే వరకు అయ్యే ఖర్చులను తగ్గించాలని చంద్రబాబు నిర్ణయించారు. గతంలో భూసార పరీక్షలు చేశాం. ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చాం. అన్ని విధాలా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశాం. జగన్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనం చేశాడు. గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.3,500కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని మాట తప్పాడు. మనం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పునర్ నిర్మించుకోవాల్సి ఉంది. నాణ్యమైన విత్తనాలు తయారు చేసుకునే విషయంలో యువత ఆసక్తి చూపాలి. మేం అధికారంలోకి వచ్చాక పెట్టుబడి ఖర్చు తగ్గిస్తాం. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆదుకుంటాం. జగన్ రెడ్డి రైతులకు మోటార్లకు మీటర్లతో ఉరితాళ్లు బిగించాలని చూస్తున్నాడు. వాటిని తిరస్కరించండి.

**సునీల్:** పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయి అని జగన్ రెడ్డి చెబుతున్నాడు. మాకు ఉద్యోగాలు రావడం లేదు. భవిష్యత్తులో అయినా మాకు ఉద్యోగాలు వస్తాయా?

**లోకేష్:** ఏపీలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసింది టీడీపీ. టీడీపీ పాలనలో 40వేల పరిశ్రమలతో 6లక్షల ఉద్యోగాలు తెచ్చామని వైసీపీ ప్రభుత్వమే ఒప్పుకుంది. మనం అధికారంలోకి వచ్చాక పెట్టుబడులు పరిగెత్తుకుంటూ వస్తాయి. నేను మాట ఇస్తున్నా. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థానాల్లో మన రాష్ట్రం వాళ్లే అధికంగా ఉన్నారు. అది చంద్రబాబు ఘనత. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారు. టీడీపీ పాలనలో మనం చేసుకున్న ఒప్పందాల తర్వాత 2019లో మనం అధికారంలోకి వస్తే ఇప్పటికే 50లక్షల ఉద్యోగాలు వచ్చేవి. మనం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో పరిశ్రమలు, ఉద్యోగాలు తెచ్చే బాధ్యతను మేం తీసుకుంటాం.



**రవికిషోర్:** నేను పీఈటీగా పనిచేస్తున్నాను. పిల్లల్లో క్రీడా స్ఫూర్తి లేదు, ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక విద్యా క్రీడా రంగంలో మార్పులు తెస్తారా?

**లోకేష్:** నో డౌట్ బ్రదర్. బాబు విద్య ఉద్యోగాలు తెస్తే, జగన్ పాలనలో పాఠశాలల వద్దకే గంజాయి తెచ్చారు. దీనిపై నేను మాట్లాడితే తిరుపతి ఎస్పీ భుజాలు తడుముకున్నాడు. దేశవ్యాప్తంగా గంజాయికి ఏపీ అడ్డాగా మారిపోయింది. వైసీపీ నాయకులు తమ జేబులు నింపుకోవడానికి యువత భవిష్యత్తును గంజాయికి బలిచేస్తున్నారు. చివరకు 10వ తరగతి విద్యార్థులను గంజాయి సప్లయర్లుగా మర్చేశారు. చంద్రగిరిలో ఓ యువతిని గంజాయికి వైసీపీ నాయకులు బానిసలుగా చేశారు. దయచేసి యువత గంజాయికి నో చెప్పండి. జగన్ రెడ్డి పాలన పోయే వరకు యువత అప్రమత్తంగా ఉండాలి. మనం అధికారంలోకి వచ్చాక కాంపిటీటీవ్ కు తగినట్టుగా సిలబస్ ను మొదటి సంవత్సరంలోనే మారుస్తాం. చిత్తూరుకు స్పోర్ట్స్ యూనివర్శిటీ తీసుకొస్తాం. ఉమ్మడి ఏపీలో పుల్లెల గోపీచంద్ కు భూమి కేటాయించి అకాడమీ పెట్టిస్తే మన దేశానికి ఒలింపిక్స్ లో మెడల్స్ వచ్చాయి. స్పోర్ట్స్ ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం.

**వలీ:** మెరుగైన వైద్యం కోసం మేము బెంగళూరు, చెన్నైకి పోవాల్సి వస్తోంది. పుంగనూరులో 100పడకల ఆసుపత్రి ఉన్నా సదుపాయాలు లేవు. మీరు అధికారంలోకి వచ్చాక అయినా ఇక్కడ వైద్య సదుపాయాలు మెరుగుపరుస్తారా?

**లోకేష్:** పెద్దిరెడ్డి మూడు సార్లుగా ఎమ్మెల్యేగా గెలిచినా వైద్య సదుపాయాలు తీసుకురాలేకపోయాడు. నియోజకవర్గ ప్రజలకు వైద్యాన్ని మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అందుబాటులోకి తెస్తాం. జగన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కూడా దొరకని దుస్థితి వచ్చింది. పేదవాళ్లకు వైద్యం దక్కడం లేదు. చిత్తూరు జిల్లాకు మెడికల్ యూనివర్శిటీని తీసుకొస్తాం. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తాం. నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పుంగనూరుకు రూ.100కోట్లు కేటాయిస్తే పెద్దిరెడ్డి పనులు చేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చే వరకు ఇక్కడ ఒక్క పనికూడా చేయలేదు. 13కిలోమీటర్లకు 32కల్వర్టులు నేను ఎక్కడా చూడలేదు. ప్రజా ధనాన్ని పెద్దిరెడ్డి ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నాడు. పెద్దిరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇక్కడికి మెడికల్ కాలేజీ తెచ్చేవాడు. కానీ మనసు లేదు. మమ్మల్ని గెలిపించండి మీరు కోరినవి తెస్తాం.

**శివకుమార్:** యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఉంటుందా?

**లోకేష్:** ఉత్సాహవంతులైన యువతకు జాతీయ స్థాయి వరకు అవకాశాలు ఉన్నాయి. టీడీపీలో 40శాతం యువతకు పదవులు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. మంగళగిరిలో తెలుగుదేశం జెండా ఎగరేయడానికి నేను శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా. మొదటి ప్రయత్నంలో నేను ఓడినా అలసిపోకుండా నేటికీ పోరాడుతున్నా. మా కుటుంబ సభ్యులు చనిపోయినా సరే నా పాదయాత్రను నేను కొనసాగిస్తున్నా. మీరు నాతో అడుగులు కలపండి.

**సునీల్:** మీరు రూలింగ్ లోకి వచ్చాక ఏపీకి పెట్టుబడులు, ఉద్యోగాలు ఎలా కల్పిస్తారు? గంజాయి కట్టడికి ఏం చర్యలు తీసుకుంటారు?

**లోకేష్:** రాజంపేట ఎంపీగా ఒక వ్యక్తిని మీరు రెండుసార్లు గెలిపించారు. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చాడా? లేదు. పెద్దిరెడ్డిని ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిపించారు. మీకు ఉపయోగం లేదు. పాపాలు చేసే వారిని, మోసాలు చేసేవారిని గెలిపించి, ఉపయోగపడేవారిని పక్కనబెడితే మీకు పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఈ పుంగనూరులో పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డెయిరీ తప్ప, మరేదైనా డెయిరీ ఉందా? లేదు. కేవలం వాళ్లు దోచుకోవడం తప్ప మరేమీ లేదు. పల్ప్ కంపెనీ పెద్దిరెడ్డి తమ్ముడి కొడుకు పెట్టి రైతులను దోచుకుంటున్నాడు. మిమ్మల్ని ముందుకు తీసుకెళ్లే టీడీపీ ని గెలిపించండి. మీకు నిజమైన అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం. పెద్దిరెడ్డి కుటుంబం ఎమ్మెల్యే, ఎంపీ పదవుల్లో ఉన్నంతకాలం మీ పుంగనూరుకు ఏమీ రావు. టీడీపీ పాలనలో స్మగ్లర్లు, దొంగలు, దోపిడీదారులు, హంతకులు భయపడేవారు. జగన్ రెడ్డిని చూసి ఎవరూ భయపడడం లేదు. జగన్ రెడ్డి పాలనలో గంజాయి స్మగ్లర్లు పేట్రేగిపోయారు. అనంతబాబు అనే వైసీపీ ఎమ్మెల్సీ గంజాయి స్మగ్లర్. వాడు దళిత డ్రైవర్ ను చంపితే వైసీపీ వాళ్లు ఘనంగా సన్మానించారు.

**శేఖర్, సదుం మండలం, చీకల చేను గ్రామం:** మా గ్రామంలో యువతపై వైసీపీ వాళ్లు 307 కేసులు పెట్టారు. రాజకీయాల్లో మేం తిరుగుతుంటే పెద్దిరెడ్డి వర్గం మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

**లోకేష్:** జగన్ రెడ్డి పాలనలో ఎక్కువగా నష్టపోయింది చిత్తూరు జిల్లా. 2019 మే వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాపై నేటికి 20 అక్రమ కేసులు పెట్టారు. 307, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. పాదయాత్రలో ప్రతి 33కిలోమీటర్లకు ఒక కేసు పెట్టారు. పుంగనూరు టీడీపీ నాయకులపైనే రాష్ట్రంలో అధికంగా కేసులు ఉన్నాయి. కేసులు పెట్టింది పాపాల పెద్దిరెడ్డి. భారతదేశంలో అత్యధికంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీలు ఏపీలోనే బనాయిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి, ప్రధానికి మనం ఫిర్యాదు చేద్దాం. మీరు పోరాడండి. మీకు నేను అండగా ఉంటా. కేసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు.

**ప్రవీణ్ కుమార్, పాండిచ్చేరిలో బీటెక్ ఫస్టియర్:** ఈ సీఎం స్కాలర్ షిప్ లు ఇవ్వడం లేదు. అస్తవ్యస్తంగా ఉన్నఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని సరిదిద్దాలి.

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కాలర్ షిప్ విధానాన్ని రద్దు చేసి వసతి దీవెన, విద్యాదీవెన అనే పనికిమాలిన పథకాలను తెచ్చారు. కేవలం రూ.15వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. గత ప్రభుత్వాలన్నీ కాలేజీ యాజమాన్యానికి విద్యార్థికి సంబంధించిన ఫీజును ప్రభుత్వమే నేరుగా చెల్లించేది. మనం అధికారంలోకి వచ్చాక స్కాలర్ షిప్ విధానాన్ని పునరుద్ధరిస్తాం. పీజీ విద్యార్థులకు రీయింబర్స్ మెంట్ జగన్ రెడ్డి రద్దు చేశాడు. పీజీలు చదవకుండా పేద విద్యార్థులపై వివక్ష చూపిస్తున్నాడు. నిరుద్యోగ సమస్యతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గతంలో స్టార్టప్ కార్యక్రమాలను టీడీపీ నిర్వహించింది. తిరుపతిలోనూ దాన్ని అమలు చేశాం. స్టార్టప్ కు సంబంధించిన సలహాలు, సూచనలు, సహకారం అందించాం. జగన్ రెడ్డి కేవలం గంజాయి స్టార్టప్ మాత్రమే తెలుసు. మనం అధికారంలోకి వచ్చాక స్టార్టప్ విధానాన్ని ప్రోత్సహిస్తాం. మీరంతా ఒక్కొక్కరూ ఓ వెయ్యి మందికి ఉద్యోగాలిచ్చేలా చేస్తాం.





ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

రైతు సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లే ఈ పరిస్థితులు దాపరించాయి.

– పల్లా శ్రీనివాసరావు. మాజీ ఎమ్మెల్యే



## చిరంజీవిరావు గెలుపే లక్ష్యంగా ప్రచారం : గొల్లపల్లి



చోడవరం నియోజకవర్గం, రావికమతం మండలంలో. ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థిగా పోటీ చేయుచున్న డా. వేపాడ చిరంజీవిరావు యొక్క గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పివిజి కుమార్, పైలా ప్రసాదరావు తదితరులు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా జి. కొత్తపల్లి గ్రామం కస్తూరి భాయ్ గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, బైలపూడి జడ్పీ హై స్కూల్. కొత్తకోట గ్రామంలో ఆర్క్ పాల్ టెక్నో స్కూల్. సెయింట్ మేరీ స్కూల్. జడ్పీ హై స్కూల్. జూనియర్ కళా శాలలను సందర్శించి మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవి రావు వేసి గెలిపించవలసిందిగా ఉపాధ్యాయులను కోరినారు. ఈ కార్యక్రమం లో బోనం సాయిరాం, రుద్రరాజు బంగార్రాజు. వలవల శేఖర్. కట్టా భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ మెజారిటీతో చిరంజీవిరావును గెలిపించాలి

### యనమల కృష్ణుడు



ఎస్.కోట నియోజకవర్గం. ఎల్. కోట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితా కుమారి అధ్యక్షతన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని అబ్జర్వర్. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొల్నాటి శేషగిరిరావు గ్రామాలలో ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్లకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మభ్యపెట్టేందుకే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ : మాజీ మంత్రి కొండ్రు మురళి



విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ ఇది కేవలం ఎలక్షన్ స్టంట్ అని నిరుద్యోగులను మభ్యపెట్టేందుకేనని కొండ్రు విమర్శలు చూపించారు. సమస్యల పట్ల అవగాహన కలిగిన. ఉద్యోగ.ఉపాధ్యాయుల.నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాట సమర్థుడు. ఎందరో పట్టభద్రుల విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్పించిన డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఇన్చార్జి కొండ్రు కోరారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం విధ్వంస ఖాండకు తెరలేపారని ఆరోపించారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు తెదేపాను ఆదరించడానికి సిద్ధంగా వున్నారన్నారు. పట్టభద్రులు అందరూ రాజకీయాలతో సంబంధంలేకుండా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీ మంత్రులకు, శాసనసభ్యులకు లేదని కొండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భీమిలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలంలో మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ బొద్దాపు శ్రీనివాస అధ్యక్షతన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు ఉత్తరాంధ్ర పట్టపర్ధులు ఎమ్మెల్సీ భీమిలి నియోజకవర్గం పర్యవేక్షకులు రావి వెంకటేశ్వరరావు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పలు విద్యాసంస్థల లో ఉపాధ్యాయులను సమావేశపరిచి వారి మొదటి ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం పార్టీ నియమించిన అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకి ఒకటో నెంబర్ మీద వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు దాట్రాజ అప్పారావు సిర్లపాలెం సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు బోని ఎక్స్ సర్పంచ్ ప్రసాద్ ముకుందపురం రమణ తదితర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులను కలిసి గణబాబు ఎన్నికల ప్రచారం

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు సూచన మేరకు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబుతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు 54వ వార్డులో ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద గల ఎస్ బి ఐ లో ఉద్యోగులను. అనంతరం. బి ఆర్ టి ఎస్ రోడ్ లో గల ఎస్ బి ఐ లో ఉద్యోగులను అనంతరం కంచరపాలెం లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతల పాక సుజాత. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా



కార్తీక్. జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత. జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి జాన్. విశాఖ ఉత్తర నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యం వల్లనే రైతులకు కష్టాలు

వైసీపీ ప్రభుత్వంలో రైతులు నానా ఇబ్బం దులు పడుతున్నారు. కష్టాలను చవిచూసు న్నారు. సాగునీరు అందక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. ప్రభుత్వం ముందుగానే గ్రహించి ప్రణాళిక చర్యలు చేపట్టకపోవడం వలన రైతులకు కష్టాలు ఏర్పడ్డాయని రాష్ట్ర రైతు టిడిపి ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ప్రభుత్వ



వైఫల్యాలను విమర్శించారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలోటిడిపి నాయకులు రైతులు వద్దకు వెళ్లి పంట పొలాలును పరిశీలించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికలలో బుద్ధి చెప్పాలి. ఉన్నత విద్యావంతులు, మేధావులు ఎన్నుకునే ఈ ఎన్నికలలో ప్రతిఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించి ఓటు వేయాలి.
- కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రి



## భూమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



ఈనెల 13న జరగబోవు పశ్చిమ రాయలసీమ(కడప,అనంతపురం,కర్నూలు) జిల్లాల తెలుగుదేశంపార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి తమ ప్రథమ(1) ఓటును వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రొద్దుటూరు నందు ఎస్‌కెఎస్‌సీ డిగ్రీ కళాశాల, డిపిడబ్ల్యూ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల , వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, రమణ మహర్షి ఎయిడెడ్ పాఠశాల , తహసీల్దారు, డిఇఓ, అగ్నిమాపక, ట్రెజరీ కార్యాలయాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పురపాలక మాజీ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా నాయకుడు నాగమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దర్శి నియోజవర్గం ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి, ముండ్లమూరు, పసుపుగళ్ళు, పురిమిట్ల, వెంపాడు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపైన్ చేస్తున్న పార్టీ నాయకులు.



శాసనమండలి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ తరపున కుప్పం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుయువత నాయకులు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి



కురబలకోట, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్‌కు ప్రథమ ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తెట్టు రెడ్డిశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. శనివారం మండలంలోని తుంగావారిపల్లె, మొలకవారిపల్లె, అంగళ్ళు, గుర్రాలవారిపల్లె, పూజారివారిపల్లె, శ్రీరాములవారిపల్లె, గుంతపల్లె తదితర గ్రామాల్లో ఓటర్లను కలిశారు. యువకుడు, ఉత్సాహవంతుడు, విద్యావేత్త, వాక్చాతుర్యం ఉన్న వ్యక్తి డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ ను శాసన మండలికి పంపాలంటే ప్రథమ ప్రాధాన్య ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు లక్ష్మన్న, ఎం.వి.నాయుడు, జీవరత్నం, శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, మనోజ్ రాయల్, భూపతి, మద్రాసు గోపి తదితరులు పాల్గొన్నారు.

### కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలి



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ స్థానిక సందువారిపాలెం నందు ప్రచారంలో పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ పాల్గొన్నారు. అంతేకాక మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎన్నికల పరిశీలకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమూల్యమైన ఓటు వేసి భూమిరెడ్డిని గెలిపించుకుందాం



పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. దువ్వూరు మండల కేంద్రంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్స్ ని కోరారు. ఈ కార్యక్రమం లో జెర్రీ గురవయ్య, శెట్టి నాగరాజు,తిమ్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపికి బుద్ధి చెబుదాం : భాస్కర్‌రెడ్డి



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రధానితో ఓటు వేసి గెలిపించాలని వీరపనేని పల్లె మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని డిగ్రీ పట్టబద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అనిమల మురళీమోహన్ రెడ్డి, గోనుమాకుల పల్లి నారాయణ, ఓబుల్ రెడ్డి పల్లి ఓబులేసు, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ యాదవ్, లోకేష్ కుమార్ విఎన్ పల్లి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి : కాల్వ శ్రీనివాసులు



పశ్చిమరాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు.కాకినాడ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు పేరాబత్తుల రాజశేఖర్ అనంత పురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో కలసి పట్టభద్రుల ఇంటింటికి వెళ్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కణేకల్ మండలంలో గల విధ్యానికేతన్ జూనియర్ కళాశాలలో, మరియు బొమ్మనాహల్లి మండలం చంద్రగిరి,కురవల్లి,గోవిందవాడ, డి.హెూన్నూరు గ్రామాలలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు,ప్రాధమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులును కలసి ఉన్నత విద్యావంతులు, మేధావులు ఎన్నుకునే ఈ ఎన్నికలలో ప్రతిఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



కుట్రల్ని ఛేదించేందుకు లీగల్ సెల్ మరింతగా కృషి చేయాలి. లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రతీ 2 రోజులకో కేసు పెడుతుండటం దుర్మార్గం. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు తెలుగుదేశం సిద్ధంగా ఉండటానికి లీగల్ సెల్ కృషి ఎంతో ఉంది.

- కె. అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

## రాష్ట్రంలో రాక్షస పాలన : కన్నా లక్ష్మీనారాయణ



లిక్కర్ కు ,అక్రమ ఇసుక మైనింగ్ కు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని టిడిపి నేత కన్నా లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. పులి అని చెప్పుకునే జగన్ పొత్తుల పై భయం ఎందుకు అని, జగన్ అనే ఒక రాక్షస పాలన బ్రాండ్ చూసి పెట్టుబడులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటం ప్రజల మీద కక్ష సాధింపు జరుగుతుంది. ఈ ప్రభుత్వం కూలగొట్టడాల తోనే ప్రారంభం అయ్యింది. ఈ ప్రభుత్వం ఒక్క కట్టడం ఎక్కడైనా కట్టారేమూ సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్ సభకు స్థలం ఇవ్వడం ఇప్పటం ప్రజలు చేసిన తప్పా. టిడిపి, జనసేన కలిసి పోటీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. జగన్ కు ఎన్నికల సంవత్సరం పెట్టుబడుల అంశం గుర్తుకు రావడం ఆశ్చర్యం గా ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే సంతోషమే. రాష్ట్రం లో పోలీసు పాలన సాగుతుంది. పెట్టుబడి దారులకు నమ్మకం కలిగించాలి . విశాఖ లో పెట్టుబడి దారులకు అబద్ధాలు చెప్పి మోసం చేస్తున్నారని వ్యాక్యానించారు. సుప్రీంకోర్టు లో ఉన్న రాజధాని అంశాన్ని మధ్య పెట్టి విశాఖను రాజధాని చేస్తాను అని మోసం చేస్తున్నారని అన్నారు.

## టిడిపి లీగల్ సెల్‌తో వైసిపి అరాచకాలకు అడ్డుకట్ట



నరసరావుపేట టీడీపీ కార్యాలయం నుండి నియోజకవర్గ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబును కలిసి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి నరసరావుపేట లీగల్ సెల్ సభ్యులు బయలుదేరారు. రాష్ట్రంలో వైసీపీ అల్లరి మూక సృష్టిస్తున్న మారణ హెూమాన్ని అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ సభ్యులు దిశా నిర్దేశం చేయనున్నారు ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ....నియోజకవర్గ పరిధిలోని వైసీపీ గుండాలు సృష్టించిన విధ్వంసాన్ని రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ కు చెప్పాలని. నరసరావుపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అరాచకాలకు వ్యతిరేకంగా న్యాయబద్ధ పోరాటానికి రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ సహాయ సహకారాలు తీసుకోవాలని నరసరావుపేట టీడీపీ లీగల్ సెల్ సభ్యులను చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చంద్ర ఆంజనేయులు,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు చెన్నుపాటి నాగేశ్వరరావు,జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ బాషా,దాసరి ఉదయ్ శ్రీ,జాగర్లమూడి విజయ,శ్రీరామినేని ప్రసాద్, చక్రపాణి,రాజేశ్వరరావు,కృప తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులను దగా చేస్తున్న జగన్ : ప్రత్తిపాటి



తెనాలిలో రైతు భరోసా పేరుతో బహిరంగ సభ పెట్టిన జగన్‌కి...రైతు భరోసా పేరుతో బహిరంగ సభ పెట్టే అర్హత లేదని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రైతు భరోసా నిధులు తానే సొంతంగా ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌కి ఇదే రైతు భరోసా పేరుతో 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ముందు రోజే విడుదల చేసిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులనే మళ్లీ మరుసటి రోజు బహిరంగ సభలో బటన్ నొక్కి విడుదల చేస్తున్నట్లుగా నటించి రైతు సోదరులను మోసం చేశాడని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఒక్కొక్క రైతుకు 13,500 ఇస్తానని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత 7,500 మాత్రమే ఇస్తున్నాడు ఇది కూడా రైతు సోదరులను దగా చేయడం కాదా...? అలానే రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా తయారయ్యాయని అన్నారు. రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని చంద్రబాబు వస్తున్నారని తెలుసుకొని ముందు రోజే పర్యటించిన మంత్రి విడదల రజని ఇప్పటివరకు వారికి ఎలాంటి నష్టపరిహార అందించకపోగా ఇంతవరకు నష్టపరిహార అంచనాలు కూడా తయారు చేయలేదు. ఎవరిని మోసం చేయడానికి ఆరోజు పర్యటించారు. ఎవరిని దగా చేయడానికి ఆరోజు రైతులకు ఉత్తుత్తి హామీలు ఇచ్చారో మంత్రి చెప్పాలని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు.



వైసీపీ నాయకుల అరాచకానికి అడ్డుకట్ట వేయడానికి టీడీపీ పిలుపునిచ్చిన లీగల్ సెల్ మీటింగ్ కు రాష్ట్ర పార్టీ కార్యాలయానికి బయలుదేరిన నరసరావుపేట టీడీపీ లీగల్ సెల్ సభ్యులు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### వత్సవాయిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను కరపత్రంలో ముద్రించి ప్రజలకు అందజేసిన టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, చిట్టూరి రమేష్, నెల్లూరి శ్రీనివాసరావు, పెద్ది రామారావు,ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కనతాల రామక్రిష్ణ,ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నెల్లూరి కోటేశ్వరరావు, నెల్లూరి చిన్న శ్రీను, చెన్న బాలకృష్ణ కనగాల రమేష్,వడ్లమూడి అజేష్, షేక్ దూద్కే అరిగల దావీదు తదితరులు పాల్గొన్నారు.



### తుళ్లూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

తుళ్లూరు మండలం ఉద్దండురాయునిపాలెం గ్రామంలో తుళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్, తుళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తుళ్ళూరు మండలం లింగాయపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇంఛార్జి శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

విద్యావంతుడు,మేధావి,సామాజిక అంశాల మీద,పారిశ్రామిక అభివృద్ధి మీద అవగాహన కలిగిన, టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌ని శాసన మండలి అభ్యర్థిగా గెలిపించాలి.

– మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు



## ప్రజాగళం శాసనమండలిలో వినిపించాలి : మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు



ప్రజాగళం శాసనమండలిలో వినిపించాలి అంటే కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించండి అంటూ కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. తూర్పు రాయల సీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారం కోసం ఇందుకూరుపేట మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూశాసమండలి వృథా రద్దు చేయండి అని చెప్పిన జగన్మోహన్‌రెడ్డికి నేడు పోటీచేసే నైతిక హక్కు లేదు అని ఆయన తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించలేని సీఎంకి పట్టభద్రుల ఓటు అడిగే హక్కు లేదు అని ఆయన ప్రశ్నించారు. గ్లోబల్ సమ్మిట్ ఒక పెద్ద బూటకం సూటు కేసు కంపెనీలతో డ్రామా చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో రైతులు, మహిళలు, దళితలు, యువత, మేధావులు, నిరుద్యోగులు, బలహీన వర్గాలు అందరూ మోసపోయారు అని తెలుపుతూ,మన అందరి గొంతు శాసన మండలిలో వినపడాలి అంటే టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించ ండి అని పిలుపు నిచ్చారు. ప్రజల గొంతుగా కంచర్ల శ్రీకాంత్ పోరాటం చేస్తారని సమస్యల పరిష్కారం కోసం పని చేస్తారని తెలిపారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఉపాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించిన మాలేపాటి



కావలి రూరల్ మండలం, అన్నగారిపాలెం పంచాయతీ ఒట్టూరు మోడల్ స్కూల్ నందు ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరిని కలిసి ఎం.ఎల్.సి పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్కు చిన రమణారెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేయాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. తూర్పు రాయలసీమ అభ్యర్థులైన వీరిద్దరిని 1వ ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అందరినీ ఆయన కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

## పొదిలిలో ఎన్నికల ప్రచారం



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పొదిలి పట్టణ టిడిపి ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా పొదిలి పట్టణం లోని 12,13 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ జిల్లా కార్యదర్శి ఏర్రంరెడ్డి వెంకటేశ్వం రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ షేక్ గౌస్ బాషా, బొడ్డు సుబ్బయ్య రాము, యాసిన్, సందాని, రబ్బానీ, కలేశా, సురేష్, రవి,ఆదినారాయణ, పెరమసని వెంకట్ రావు, పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల స్కూల్ లోని ఉపాధ్యాయులతో సమావేశం, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరిశీలకులు చిట్టిబాబు, ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరిశీలకులు చిట్టిబాబు, ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు

## కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపిద్దాం : అయితాబత్తుల



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా తూర్పు,రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు. అమలాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గూడూరు నియోజకవర్గ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి గూడూరు టౌన్ లోని 1 వ వార్డు నుండి 5వ వార్డులలో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తూర్పు రాయలసీమ, ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని అత్యధిక మేజారిటీ తో గెలుపించాలని స్థానిక ఓటర్లను కోరారు.

## శ్రీకాంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం మండలం లోని మాల్యవంతినిపాడు గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి డాక్టర్ శ్రీ కంచర్ల శ్రీకాంత్‌కి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. ఆయన ఇంటి ఇంటికి తిరిగి కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎమ్‌సీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు యాదవ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దూదేకుల మస్తాన్,మట్టం వెంకటేశ్వర్లు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ స్థానిక సందువారిపాలెం నందు ప్రచారంలో పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు.

## మాలేపాటి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కావలి రూరల్ మండలం, సర్వాయపాలెం హై స్కూల్ నందు కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరిని కలిసి ఎం.ఎల్.సి పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ యం.ఎల్.సి అభ్యర్థి లక్కు చిన రమణారెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు.

తూర్పు రాయల సీమ అభ్యర్థులైన వీరిద్దరిని 1వ ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసిందిగా అందరినీ కోరారు. ఈ సందర్భంగా వీరితోపాటు కావలి రూరల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపీటీసీ జంపాని శీనయ్య, టిడిపి నాయకులు గుడిపల్లి సీనయ్య తదితరులు ఉన్నారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మునిరాజమ్మను కులం పేరు పెట్టి దూషించడం వైసిపి అరాచక పాలనకు తార్కాణం. ఈ నియంత పాలనకు చరమగీతం పాడాల్సిందే

- పరిటాల సునీత, మాజీ మంత్రి

## లోకేష్‌కి కృతజ్ఞతలు : మదనపల్లి జేపసి




మదనపల్లి జేపసీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. జేపసీ సభ్యులు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియచేసారు. పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధికారంలోకి రాగానే మదనపల్లిని జిల్లా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి జేపసీ సభ్యులు నారా లోకేష్‌కి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ గారు, మదనపల్లి జేపసీ నాయకులు పాల్గొన్నారు.

### ధర్మవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ మండలం లో ఏలుకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలు,బుడ్డరెడ్డి పిల్లి, నేలకోట, నేలకోట తాండా, బిల్వంపల్లి, ధర్మినమలలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వైద్య హాస్పిటల్ సచివాలయాలు అలాగే గ్రామంలో ఓటర్సు కలవడం జరిగింది. ఎంఎల్‌సి ఎన్నికల క్యాంపెయిన్ చేయుడం జరిగింది పాల్గొన్న మండలం కన్వీనర్ లక్ష్మన్న, తెలుగు యువత విజయ్ చౌదరి,రాంపురం శీనా, జంగం నరసింహులు, అమర సుధాకర్ నాయుడు గుప్తా సూరి, భాస్కర, పురుషోత్తం బిల్వంపల్లి రవి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భూమిరెడ్డిని గెలిపించాలని మైదుకూరులో ప్రచారం



పశ్చిమ రాయలసీమ గ్రాడ్యూయేట్ శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇందార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం దిగు నేలటూరు గ్రామపంచాయతీ దిగువ నేలటూరు, మలగుడుపాడు గ్రామలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ మీ అమూల్యమైన ఓటును భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఒకటో (1) ప్రాధాన్యత ఓటుగా వేసి వేయించి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యువతను, ఉద్యోగస్తులకు ఏ విధంగా మోసం చేసింది అనే విషయాన్ని అందరూ గ్రహించి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని పట్టభద్రులను కోరడం జరిగింది.

## రొద్దం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నారనాగేపల్లి హైస్కూల్, సచివాలయం, నాగిరెడ్డిపల్లి,భూచర్ల నందు విరామ సమయంలో పట్టభద్ర ఉపాధ్యాయులను గ్రామాల్లో యువత ఓట్ల ను తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బికే పార్థసారథి కోరారు. కన్వీనర్ నరహరి,నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య,మండలప్రధాన కార్యదర్శి మురళి, ఐటీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి గెలుపుకై రాప్తాడులో పరిటాల సునీత ప్రచారం



అనంతపురం రూరల్ మండల పరిధిలోని, సిండికేట్ నగర్, పాపంపేట, కక్కలపల్లి కాలనీలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను మరియు స్థానిక కాలనీలలో తెదేపా నాయకులతో పాటు పట్టభద్రులను కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెదేపా అభ్యర్థి రామ గోపాల్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును రామ గోపాల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరిన పరిటాల సునీతమ్మ.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### భూమిరెడ్డిని గెలిపించండి

ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు 22వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ పాల్యం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈనెల 13న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించవలసిందిగా కోరడమైనది.మొత్తం ఈరోజు 77 మంది గ్రాడ్యుయేట్, ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.



పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కార్యక్రమంలో పుట్టపర్తి ప్రైవేట్ కాలేజీలు లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓట్లు వేయాలని ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.



### ఇంటింటి ప్రచారం

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని దువ్వూరు మండలంలోని పెద్ద జొన్నవరం గ్రామంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణరెడ్డి,టీడీపీ నాయకులు నల్లదిమ్మ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రాఘవేంద్ర నాయుడు,రాజశేఖర్ రెడ్డి,నాగేంద్ర పాల్గొన్నారు.



ధర్మవరం నియోజకవర్గం 25 వ వార్డు ప్రియంకనగర్, ఎల్ఐసి ఆఫీస్ నందు తెలుగుదేశంపార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లనుకలిసి మొదటి ప్రాధాన్యత ఓటును వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

నూరు గొర్ల తిన్న రాబోందు ఒక గాలివానకు కొట్టుకుపోయినట్లు వచ్చే ఎన్నికల్లో పుంగనూరు నిన్ను, నీ పరివారాన్ని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు పాపాల పెద్దిరెడ్డి జాగ్రతగా ఉండమని హెచ్చరిస్తున్నా.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## శ్రీకాళహస్తి ఎమ్మెల్యేని ఉతికి ఆరేస్తాం

### టిడిపి రజక విభాగం రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ

తమ ఆడబిడ్డ అయిన మునిరాజమ్మపై జరిగిన దాడిని నిరసిస్తూ, వైసీపీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దురహంకా రాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని రాష్ట్ర టిడిపి రజక విభా గం కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ అన్నారు. ముని రాజమ్మకు జరిగిన అన్యాయాన్ని, వైసీపీనేతలు ఆమెపై వ్యవహరించినతీరుని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాము. వైసీపీప్రభుత్వ కుల అ హంకారానికి, అధికారమదానికి సర్వంకోల్పోయిన మా ఆడపడుచు మునిరాజమ్మకు, ఆమెకుటుంబానికి తెలుగుదేశంపార్టీ, తానుఅండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారని అన్నారు. ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా కూడా ఆదుకుంటామని చంద్రబాబు చెప్పారు. శ్రీకాళహస్తి వైసీపీఎ మ్మెల్యే మధుసూదన్ రెడ్డి దుర్మార్గాలను, అతని పొగరును, అతని అవినీతిని ఎదిరించాలనే నిర్ణయానికి వచ్చాము. రజకులంటే చిన్నచూపు చూస్తున్న మధుసూదన్ రెడ్డిని, అతన్ని సమర్థిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలోని రజకులు వదిలిపెట్టరని హెచ్చరిస్తున్నాం. ముని రాజమ్మకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా చేసి, వైసీపీఎమ్మెల్యేని, ముఖ్యమంత్రిని ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతాం. మమ్మల్ని, మా కులాన్ని అవమానించి, అవహేళనగా మాట్లాడిన మధుసూదన్ రెడ్డి లాంటివారిని, అలాంటి దురహంకారులకు కొమ్ముకాస్తున్న జగన్‌ని బట్టలు ఉతికినట్టు ఉతుకుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీనివాసరావు అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి టీడీపీ బలపచ్చిన వేపాడ చిరంజీవి మొదట ప్రాధాన్యం ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నాగులాపల్లి గ్రామంలో శనివారం విద్యావంతులని, ఉపాధ్యాయులను, కలిసి మొదటి ప్రాధాన్యతఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు క పలమరిశెట్టి నాగు, మల్ల అప్పలనాయుడు, మండల కార్యవర్గ సభ్యుడు మౌరా రామేశ్వరరావు, బొడ్డేటి శివ, పిచ్చుక ఈశ్వరుడు, దొడ్డి రాము, ప్రకృతి గోబింద్, పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార జోరును పెంచిన తెలుగుదేశం పార్టీ

శృంగవరపుకోట మండలం మూలబొడ్డవర పంచాయితీ లో గొంప కృష్ణ ఇంటింటా ప్రచారంలో భాగంగా మూలబొడ్డవర పంచాయతీ మాజీ సర్పంచ్ ఇందుకూరి కృష్ణంరాజు(దేవరాయలు) ఇంటి వద్ద నుండి ప్రచారం కొనసాగించారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో తెలుగుదేశం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపుకు తెలుగు తమ్ముళ్లు విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత గొంప కృష్ణ ఇంటింటా ప్రచారం చేస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన చింతమనేని ప్రభాకర్



శింగనమల మండలం చక్రాయిపేట పంచాయితీలోని బండమీదపల్లి గ్రామంలో దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వాణిజ్య విభాగం పార్లమెంట్ కార్యదర్శి డేరంగుల శంకరయ్య, ప్రతాప్, బాలముని, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, చౌడమ్మ, చిత్రా బాలప్ప, చిక్కళ్ళా పెద్దయ్యలు, అవుల రాజు, చిక్కళ్ళ ఆదిస్వామి, బుల్లే చిన్నా, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాబోయేది టీడీపీయే



అవినీతి, అసమర్ధ పాలనతో రాష్ట్రాన్ని అంధకారమయంగా మార్చిన జగన్మోహనరెడ్డి పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వ పతనం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఈరోజు రాజమండ్రి 10వ డివిజన్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, యువ నాయకులు వాసిరెడ్డి బాజి, డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. డివిజన్లో ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మమేకమయ్యారు. జగన్ పాలన ఎలా ఉందని తెదేపా నాయకులు అడగ్గా ప్రజలు తమ బాధలను వ్యక్తం చేశారు. ఒక చేత్తో పథకాలను పెట్టి మరోచేత్తో పన్నులు, ధరలు పెంచి రెట్టింపు సొమ్ము దోచుకుంటున్నారని. అభివృద్ధి అనేదే లేదని వాపోయారు. ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయామని, రాబోయే ఎన్నికలలో చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని మహిళలు అన్నారు. ఇంత అధ్వాన్నంగా రాష్ట్రాన్ని ఎవరూ పాలించలేదని, సామాన్యులు బ్రతకడం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాలనపై ప్రజల్లో ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతోందని. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. మూడున్నరేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచినట్టు చెప్పారు. వ్యవస్థలన్నీ మళ్లీ బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదిరెడ్డి వాసు పిలుపునిచ్చారు.

## జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి: తిక్కారెడ్డి



కౌతాళంలో జెడ్పీ హైస్కూలు, ప్రతిభ స్కూల్, కస్తూరిబా గాంధీ స్కూలు ఎమ్మార్వో ఆఫీస్ నందు పాలకుర్తి తిక్కారెడ్డి మరియు ఎన్నికల అబ్జర్వర్ భీమవరం కోళ్ల నాగేశ్వరరావు శనివారం ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిని బలపరచాలని పట్టభద్రులను అభ్యర్థించారు. మార్చి13న జరిగే విద్యావంతులైన పశ్చిమ రాయలసీమ పట్టబద్రులైన తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1)ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్పదని, క్లస్టర్ ఇంచార్జి వెంకటపతి రాజు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడు, రమేష్ గౌడ్, బాపురం వెంకట్ రెడ్డి, రామాంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శివమూర్తి, రహిమాన్, ఐ టీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్ దని, దిద్ది ఉసేని, నభి సాబ్, తిక్కయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర బుక్‌లెట్ అవిష్కరణ

పెడన నియోజకవర్గం పెడన మండలం మల్లేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యలయం నందు మండల పార్టీ అధ్యక్షుడు కూనవురెడ్డి వీరబాబు అధ్వర్యంలో శనివారం జగనాసుర రక్తచరిత్ర బుక్ లెట్ అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన నిర్వహిస్తుందని అన్నారు. సిఎం జగన్ చేస్తున్న అకృత్యాలను ప్రజలు చుస్తూ ఉరుకోరని హెచ్చరించారు. రాబొయే ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కుడా ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య దర్శి బోల్లా వెంకన్న , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, పార్లమెంట్ కార్య దర్శి, బిల్లిమంత ప్రవీణ్, టీ యెన్ టీ యూ సి అధ్యక్షులు



సింగం పెట్టి శ్రీను, రాష్ట్ర సాధికారిక బిసి నాయకులు జొన్నలగడ్డ కొండ, జోగి గౌరీ శంకర్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య దర్శి శ్రీదన శ్రీ రామ మూర్తి, సూరిబాబు, ఎండీ నజీర్, బడుగు వెంకటేశ్వరరావు, పాలడుగు వెంకటేశ్వరరావు, ఎండీ నూర్, వి కొండ, సన్నాల ప్రసాద్ . వాసు, బొర్రా కన్నబాబు , బాజాన్, ఐ టిడిపి నాని, కట్టా స్వామీ, నాని, దాసరి ఏడుకొండలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## చెత్త పన్ను వసూలుకు చెత్త పనులు

జనాలను ఎన్ని రకాలుగా పిండాలో అన్ని రకాలుగా పిండేసి సొమ్ములు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసిపి ప్రభుత్వానికి చెత్త పన్ను వసూలు చేయడం కష్టంగానే మారిందని చెప్పాలి. ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించినప్పుడు వాటి తగ్గట్టుగా పన్నులు చెల్లించడానికి ప్రజలు ఎప్పుడూ వెనకాడరు. అభివృద్ధి చెందిన దేశాలలో జరుగుతున్నది ఇదే. వైసీపీ ప్రభుత్వం తీరు అది కాదు. జగన్‌కు లేదా ఆయన సలహాదారులకు ఆలోచన వచ్చిందే తడువుగా ప్రజలను పిండడం మొదలుపెడతారు. దానికి చక్కటి ఉదాహరణ చెత్త పన్ను. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గరికి చెత్త బండ్లు రావడం లేదు. గతంలో మాదిరిగానే ప్రజలు వీధుల్లోని డస్ట్ బిన్లలో చెత్త వేస్తున్నారు. ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడం దాని తగ్గట్టుగా చర్యలు తీసుకోవడం అలవాటు లేని జగన్ సర్కార్ చెత్త పన్ను వసూలు బాధ్యత సచివాలయ సిబ్బంది నెత్తిన పడేశారు. ప్రతి నెలా చెత్త పనులు వసూలు చేయాల్సిందేనని వారిపై వత్తిడి తెస్తున్నారు. నెల నెల కాకపోయినా ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెల్లించే ఆస్తి పన్నుతో పాటు దీన్ని కూడా వసూలు చేయాలని టార్గెట్లు విధిస్తున్నారు. లేనట్లయితే జీతంలో కోత పెడతామని హెచ్చరిస్తున్నారు. ఏమి చేయాలో పాలుపోని సచివాలయ సిబ్బంది చెత్త పన్ను వసూలుకు రకరకాల మార్గాలు అన్వేషిస్తున్నారు. ప్రతి నెల సామాజిక పెన్షన్లు ఇస్తున్న నేపథ్యంలో సొమ్ము నుంచి చెత్త పన్నును మినహాయించుకుని ఇస్తున్నారు. ఈ దుర్మార్గపు చర్య వల్ల దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇతర లబ్ధిదారులు కన్నీటి పర్యంతమౌతున్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో వైసిపి ప్రభుత్వం క్లీన్‌ఏపీ (క్లాప్) కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. చంద్రబాబు హయాంలో సంపదను సృష్టించే కార్యక్రమానికి జగన్ అధికారంలోకి రాగానే స్వస్తిపలికారు. ఇప్పుడు పూర్తిగా ప్రజల సొమ్ముతో నిర్వహించే జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకానికి శ్రీకారం చుట్టింది. 4.975 గార్బేజ్ ఆటోలు కొనుగోలు చేసి వాటి నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. ఇందులో కూడా నిజాయితీగా వ్యవహరించింది ఏమీ లేదు. ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్న రాయలసీమ చెందిన ఒక వ్యక్తికి వీటిని అప్పగించారు. వాహనాల కొనుగోలుకు రుణమిచ్చేందుకు సిఫార్సు చేయడమే కాకుండా ప్రతినెలా చెత్త పన్నులను ప్రజల ముక్కుపిండి వసూలు చేసి ఆ ఏజెన్సీకి ఒక్కో వాహనానికి రూ.55 వేలు చెల్లించాలని మున్సిపల్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఆ క్రమంలోనే ప్రజలపై ఒత్తిడికి ఇచ్చి మరీ చెత్త పన్ను వసూలు చేస్తున్నారు. దీనికి తోడు పారిశుద్ధ్య కార్మికులు దోపిడి మరో రకంగా ఉంది. ప్రతి ఇంటికి ఇంత అంటూ పట్టుబట్టి అనాధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇవ్వకపోతే అటు వైపునకు రావడం మానేస్తున్నారు ఎవరు ఏమి చేసినా చివరకు ఇబ్బంది పడేది ప్రజలేనన్నది వాస్తవం.

## దున్న దుత్తడు పాలు ఇస్తుందంటే నమ్మేదేలా జగన్ ?



సిఎం జగన్ మోహన్ రెడ్డికి పారిశ్రామిక ప్రగతి హఠాత్తుగా గుర్తుకు వచ్చింది. ఏడాదిలో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రజలను మాయచేయాలను కున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో శుక్ర శనివారాల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 నిర్వహించారు. దీని ద్వారా 13 లక్షల కోట్ల పెట్టు బడులు వస్తాయని జగన్ ప్రారంభ ఉపన్యాసంలో చెప్పారు. 20 కీలక రంగాలలో ఆరు లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. రిలయెన్స్, అదానీ, ఆదిత్య బిర్లా తదితర 340 సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు 92 ఒప్పందాలు కుదుర్చుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని సముద్ర తీరంలో ఇప్పుడు ఆరు పోర్టులు ఉన్నాయని, మరో నాలుగు రాబోతున్నాయని చెప్పారు. సమ్మిట్ తరువాత రాష్ట్రంలో పరిశ్రమలు పరుగులు తీస్తాయని ప్రజల్లో బాగా భ్రమలు కల్పించడానికి ప్రభుత్వం చాలా కష్టపడింది. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన సంఘటనలు పరిశీలిస్తే మాత్రం ఇదంతా ఎన్నికల కోసం రచించిన నాటకంగానే భావించాలి. జగన్ ప్రభుత్వ విధానాలు, వైకాపా నేతల అవినీతికి తట్టుకో లేక పలువురు పారిశ్రామిక వేత్తలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. చాలా మంది తమ అనుబంధ సంస్థలను పొరుగు రాష్ట్రాలలో ప్రారంభించారు. దీనికి అమరరాజా, కియా తదితర సంస్థలను చెప్పుకోవచ్చు. నాలుగేళ్లలో పేరున్న ఒక్క సంస్థ కూడా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టిన దాఖలాలు లేవు. 2020లో ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానం ప్రకారం, వ్యాపారాన్ని సులభతరం చేయడం, మెగా ప్రాజెక్టులకు తగిన ప్రోత్సాహకాలు కల్పించ వలసి ఉంది. అయితే అలాంటి స్థితి ఒక్క చోట కూడా కనిపించడం లేదు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు పాడి ఆవుల లాంటి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. అలాగే ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలకు రాష్ట్రంలో అవకాశం కల్పించారు. అయితే జగన్ మోహన్ రెడ్డి స్వార్థం, అవినీతి వల్ల పాడి ఆవుల లాంటి మంచి సంస్థలు వెళ్లిపోయాయి. ఇప్పుడు రాష్ట్రంలోని కొందరిని అంతర్జాతీయ పెట్టుబడి దారులుగా చూపించి ప్రజల్లో భ్రమలు కలిపంచే ప్రయత్నం చేశారు. అంటే దున్నలను పట్టుకొచ్చి, గేదెలని భ్రమ కల్పించి ఒకోక్కటి దుత్తడు పాలు ఇస్తుందని కట్టు కథలు చెపుతున్నారు. ఆయన కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టు కోడి, గుడ్డు కథలు చెప్పే పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, ఇతర మంత్రులు, అధికారులు గొప్పగానే రక్తి కట్టించారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి హెూదాలో ఐదు సార్లు దావోస్ వెళ్లారు. రాష్ట్రంలో మూడు సార్లు పారిశ్రామిక సమ్మిట్‌లు పెట్టారు. చిత్తూరు, తిరుపతి విశాఖపట్నం తదితర ప్రాంతాలలో అనేక పరిశ్రమలు పెట్టడానికి కృషి చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచేసి, కమీషన్ల పేరుతో వేధిస్తున్న మన పాలకులు సులభంగా పరిశ్రమలు పెట్టడానికి అవకాశాలు ఉన్నాయని చెపితే నమ్మే వారు ఎవరూ లేరు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 800 కోట్ల మేర పారిశ్రామిక రాయితీలు పేరుకు పోతున్నాయి. పరిశ్రమలను ఆకర్షించడానికి విశాఖపట్నమే ఇక నుంచి కార్యనిర్వాహక రాజధాని అని చెప్పడం జగన్ చెప్పిన పెద్ద అబద్ధం. రాజధాని వ్యవహారం సుప్రీం కోర్టులో ఉండగా ఇలాంటి ప్రకటన చేయడం తప్పు. అమరావతే ఏకైక రాజధాని అంటూ తీర్పు వస్తే అప్పుడు ఆయన ముఖం ఎక్కడ పెట్టుకుంటారని అడిగే వారు ఉన్నారు.

డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
రాష్ట్ర అధికార ప్రతినిధి

## గంజాయి హబ్‌గా మారిన సంగతి తెలియదా ఎస్పీ: దీపక్ రెడ్డి

గంజాయిపై లోకేశ్ వి తప్పుడు ఆరోపణలు అంటున్న తిరుపతి ఎస్పీకి, ఎన్.సీ.ఆర్.బి, డీ.ఆర్.ఐ నివేదికలు, పొరుగురాష్ట్ర పోలీస్ అధికారుల వ్యాఖ్యలు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు కనిపించలేదా అని టీడీపి ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో ప్రశ్నించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యాపారంలో మునిగితేలుతున్న అధికార పార్టీ వారిని అరెస్ట్ చేసే దమ్ము, ధైర్యం తిరుపతిఎస్పీకి ఉన్నాయా? లోకేశ్ పోలీసుల్ని దూషిస్తున్నాడని ఐపీఎస్ హెూదాలో ఉన్నవ్యక్తి చెప్పడం, రాజకీయాలు మాట్లాడటం ప్రభుత్వానికి కొమ్ముకాయడం కాదా అని అన్నారు. "యువగళం పాదయాత్రలో లోకేశ్‌కి ప్రజల నుంచి గంజాయికి సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని, గతంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఒకతల్లి తనకూతురు గంజాయికి బానిసైందని చెప్పి, కన్నీరుపెట్టుకుంది. దానిపై స్పందించిన లోకేశ్, రాష్ట్రంలో సాగుతున్న గంజాయిసాగు, సరఫరా, విక్రయాలు, యువత, విద్యార్థుల జీవితాలు నాశనమై పోతున్న తీరునివివరిస్తూ, ప్రసారమాధ్యమాల్లోని కథనాలు, పత్రికాకథనాల్ని ఉటంకిస్తూ, కొన్నిఆధారాలను జోడించి ప్రధానమంత్రిగారికి,



కేంద్రహెూంశాఖ కార్యదర్శికి, ఎన్.సీ.బి (నార్కోటిక్స్ బ్యూరో) వారికి బహిరంగ లేఖలురాశారు. రాష్ట్ర డీజీపీగా సవాంగ్ ఉన్నప్పుడు 2లక్షల కిలోల గంజాయిని తగలబెట్టిన వార్తను, వైసీపీ ముఖ్యనేతలే గంజాయిసరఫరా, విక్రయాల్లో కొనసాగుతున్న వైనాన్ని, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ గతంలో రాష్ట్రంలో పెచ్చుమీరిన గంజాయిపై మాట్లాడిన మాటల్ని లోకేశ్ తన లే ఖలకు జతపరిచారు. అలానే ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి 2.45లక్షల టన్నుల గంజాయి ని 2022లో సీజ్ చేసినట్టు చెప్పినవార్తను కూడా తనలేఖకు జతపరిచారు. రాష్ట్రంలో గంజాయిసాగు, సరఫరా, అమ్మకాలపై ప్రభుత్వపెద్దలు, డీజీపీలు, పొరుగురాష్ట్రాల పోలీస్అధి కారులు, స్వయంగా కేంద్రమంత్రి వంటివారు మాట్లాడినా, తిరుపతి ఎస్పీ నిస్సిగ్గుగా లోకే శ్ ని తప్పుపడుతూ, ఆయన ఆరోపణలన్నీ నిరాధారాలని, రాష్ట్రంలో గంజాయికి తావేలేదని చెప్పడం సిగ్గుచేటు. 2021లో దేశవ్యాప్తంగా 7.94లక్షల టన్నుల గంజాయిపట్టుబడితే, దానిలో ఏపీలోనే 2లక్షల టన్నులకు పైగా పట్టుబడింది. లక్షలటన్నుల గంజాయి రాష్ట్రంనుంచి ఇతరరాష్ట్రాలకు, దేశాలకు తరలిపోతున్నా, రాష్ట్రపోలీస్ యంత్రాంగం గంజాయికి సంబంధించి, ఇప్పటివరకు 1700 కేసులు మాత్రమే పెట్టింది. ఎన్.సీ.ఆర్.బి (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) 2021-22 నివేదిక 571మంది యువత మత్తుకు బానిసలై ఏపీలో ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పింది. మత్తు, మాదకద్రవ్యాలకు బానిసలై, ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతజాబితాలో ఏపీనే ముందువరుసలో ఉందని కూడా సదరునివేదిక అభిప్రాయపడింది. అలానే డీ.ఆర్.ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్) 2020-21నివేదిక ఆంధ్రప్రదేశ్ లో 18,268కిలోల గంజాయి సీజ్ అయినట్టు చెప్పింది. అదిమొత్తం గాల్లోనుంచి వచ్చిందని తిరుపతిఎస్పీ అనుకుంటున్నారా అని నిలదీశారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



సదస్సులో వైసీపీ కార్పొరేషన్ చైర్మన్లు, నేతలు, మీ సొంతసంస్థ ప్రతినిధులు, సరిపడని భోజనాలు, గిఫ్ట్ ప్యాకుల కోసం తోపులాట. గ్లోబల్ సమ్మిట్ కాస్త గల్లీ సమ్మిట్ చేశారు. జగన్మోహన్‌రెడ్డినినమ్మి రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలు ఎవరు?.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు కావాలి: నల్లగట్ల



ఎమ్మెల్సీ ఎన్నికలే వైసీపీకి చివరివి కావాలని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. ఆదోని స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, తెలుగు యువత నాయకులు మారుతి నాయుడు, సిద్దార్థ్ నాయుడు, వెంకటేష్ చౌదరిలు కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఇలాంటి ప్రభుతానికి ఓటు వేస్తే మన గోతి మనమే తవ్వుకున్నట్లే అన్నారు. ఒకవైపు నిరుద్యోగ భృతి ఇవ్వకపోగా, మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు లేక రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. శాసన మండలిలో సమస్యలు వినిపించడానికి సరైన అభ్యర్థి భూమరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఒక్కరేనని, ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో మారుతి, సిద్దార్థ, బుద్దారెడ్డి, వెంకటేష్, కృష్ణారెడ్డి, కల్లుబావి బోయ మల్లికార్జున, జగదీష్, జైరామ్ పాల్గొన్నారు.

## క్రైస్తవులపై జగన్‌రెడ్డిది కపట ప్రేమ

### టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాసు



సీఎం జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్రంలో క్రైస్తవ సంఘాలు నమ్మే పరిస్థితి లేదని, కేవలం క్రైస్తవులను ఓటు బ్యాంకుగా చూస్తున్న వైసీపీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాసు వ్యాఖ్యానించారు. ఈ మేరకు విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో జగన్‌ను క్రిస్టియన్లంతా నమ్మి ఓట్లు వేశారని, ఎన్నికల హామీలన్నీ తుంగలో తొక్కి క్రిస్టియన్లను మోసం చేశాడని విమర్శించారు. చంద్రబాబు హయాంలో క్రిస్టియన్లకు పెళ్ళికానుక, విదేశీవిద్యా, కుట్టుమిషన్లు ఇలా అనేక విధాలుగా సాధికారిక సంక్షేమాన్ని అందించారని, కానీ జగన్ ముఖ్యమంత్రి అయిన అనంతరం పథకాలన్నీ రద్దు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధుల్ని జగన్ అండ్ కో దారి మళ్లించడంతో క్రిస్టియన్లకు చెందాల్సిన నిధులు సకాలంలో అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాలుగేళ్లగా వైసీపీ ప్రభుత్వానికి గుర్తుకురానీ క్రైస్తవులు... ఇప్పుడే గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మరోసారి క్రైస్తవులను అడ్డుపెట్టుకుంటున్నారని, జగన్‌రెడ్డి మాయలో పడి మోసపోవద్దన్నారు. పాలిచ్చే ఆవు లాంటి చంద్రబాబుని గెలిపించుకుందామా... తన్నే దున్నపోతు లాంటి జగన్‌ను గెలిపించుకుంటారో అనే విషయం క్రైస్తవ సోదరులు ఆలోచించుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో క్రైస్తవ సోదరులందరూ జగన్‌కు తగిన గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు.

## ప్రజాస్వామ విలువలును కాపాడండి

### మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



పాలకొండ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా, భాజపాలు తమకు పోటీ కాదని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పాలకొండలో శనివారం జరిగిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెదేపా, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్యే పోరు అన్నారు. విద్యావంతుడైన తెదేపా అభ్యర్థి చిరంజీవిరావును గెలిపిస్తే యువతకు, ఉద్యోగులకు మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వ తీరుపై ఇప్పటికే ఉపాధ్యాయులు, ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నందున దాన్ని ఓట్లుగా మలుచుకునేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు

## లీగల్ సెల్ మరింత కృషి చేయాలి: అచ్చెన్నాయుడు



వైసిపి కుట్రల్ని ఛేదించేందుకు లీగల్ సెల్ మరింత కృషి చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలో భారీగా దొంగ ఓట్లు వేసేందుకు ఇప్పటి నుంచే వైసీపీ ప్రభుత్వం సిద్ధమవుతోందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.."కుట్రల్ని ఛేదించేందుకు లీగల్ సెల్ మరింతగా కృషి చేయాలి. లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రతీ 2 రోజులకో కేసు పెడుతుండటం దుర్మార్గం. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు తెలుగుదేశం సిద్ధంగా ఉండటానికి లీగల్ సెల్ కృషి ఎంతో ఉంది. లీగల్ సెల్ కృషిలేకపోతే తెలుగుదేశం పరిస్థితి క్లిష్టంగా ఉండేది. 2019 తర్వాత రాష్ట్రంలో మరో రాజకీయ పార్టీనే ఉండకూడదన్నట్లుగా సైకో పాలన సాగుతోంది. తెలుగుదేశం పార్టీ వైసీపీలా గాలికి పుట్టిన పార్టీ కాదని జగన్మోహన్ రెడ్డి గ్రహించాలి. స్వాతంత్ర్యం వచ్చాక న్యాయ విభాగం అవసరం ఇప్పుడొచ్చినంతగా ఎప్పుడూ రాలేదు..చెప్పటానికి బాధ అనిపిస్తున్నా న్యాయవాదులకు ఈ 4 ఏళ్ల"లో మంచిగా పని దొరికింది అని అచ్చెన్నాయుడు అన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయండి



ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట వేసి గెలిపించాలని టిడిపి నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ మండలం, కొచ్చెరవు గ్రామంలో శ్రీనివాసులు యాదవ్, ధర్మవరం సుబ్బారెడ్డి, వలసల రామకృష్ణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్ళి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేరుకు ఎదుట బాక్స్‌లో మొదటి ప్రాధాన్యతగా 1 నెంబర్ వేసి గెలిపించాలని అన్నారు. అదేవిధంగా అందుబాటులో లేని ఓటర్ల కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు సీనియర్ టిడిపి నాయకులు కొచ్చెరువు నాగన్న, యూనిట్ ఇంఛార్జ్ కొచ్చెరువు రామాంజనేయులు, రాముడు,వేంకటేష్, మధుసూదన్ రెడ్డి పెద్ద రామచంద్రుడు.. పెద్ద నాయక్, రామచంద్రుడు.బిళ్ళ శ్రీను, గోరంట్ల శ్రీను,మహేశ్వరెడ్డి పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరులో...**

ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు (1)వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, బత్తల సుబ్బరాయుడు, ఆవుల చిన్న దస్తగిరి, కాసారపు ప్రతాపు, గండికోట మహమ్మద్, సురేష్, ఇమామ్ హుసేన్,హబీబ్,సుబ్బరాయుడు గౌడు, చిల్లమల్ల రామయ్య యాదవ్ పాల్గొన్నారు.

**మైదుకూరులో...**

మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు చాపాడు మండలంలోని చియ్యపాడు గ్రామములో శ్రీయపురెడ్డి శివరామ క్రిష్ణా రెడ్డి ,వీరా రెడ్డి ,బి. సి.వెంకటేశ్వర్లు, తప్పెట హరిబాబు మరియు భద్రుడు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టి శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

### కృష్ణా జిల్లా గన్నవరం మండల రెవెన్యూ అధికారులకు,

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మరో చెంపదెబ్బ

కృష్ణా జిల్లా గన్నవరం మండలం రెవెన్యూ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మరోసారి మెట్టికాయలు వేసింది. గన్నవరం టీడీపీ నేత జాస్తి వెంకటేశ్వరరావుకు చెందిన డీఫాం పట్టా భూమిని రెవెన్యూ అధికారులు చట్టవ్యతిరేకంగా ఆక్రమించడమే కాకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వ భూమిగా పరగణిస్తూ ప్రత్యేక బ్యానర్లు ఏర్పాటు చేయడం వివాదస్పదమైంది. అధికారుల తీరును వ్యతిరేకిస్తూ రైతు జాస్తి వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ హైకోర్టులో wp No 5113 Of 2023గా రిట్‌పిటిషన్ దాఖలు చేయగా ఈ అంశంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ తన వాదనలు వినిపిస్తూ న్యాయ ప్రక్రియకు వ్యతిరేకంగా రాజకీయ ప్రోధ్బలంతో అధికారులే భూములు ఆక్రమిస్తున్నారని, 1999 నుంచి బాధితుడి కుటుంబ సభ్యులు అధీనంలో సదరు భూమి ఉన్నప్పటికి, ప్రభుత్వం వారు జారీ చేసిన 1B, ADANGAL లలో బాధితుడి పేరు స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికి అధికారులు న్యాయప్రక్రియకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని గూడపాటి లక్ష్మీనారాయణ తన వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ జి.కృష్ణమోహన్ తన తీర్పును వెలువరిస్తూ అధాకరుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడి భూమిలో రెవెన్యూ అధికారుల జోక్యం చేసుకోకూడదని, ఈ వ్యవహారంలో న్యాయ ప్రక్రియ ఎలా ఉంటే అలా అనుసరించాలని న్యాయమూర్తి అధికారులను ఆదేశించారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

'ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో భారతదేశం వంటి డైనమిక్ దేశాన్ని సందర్శించడం స్ఫూర్తిదాయకం. కొవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి చేయడంపై ప్రధాని మోదీతో నేను టచ్‌లోనే ఉన్నా.

– బిల్ గేట్స్



# మైనారిటీ మతానికి మనుగడ లేదు

## పాకిస్థాన్‌పై ఐరాసతో భారత్ దాడి

మతపరమైన మైనారిటీలు, తీవ్రవాద సమస్యలపై ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ)లో పాకిస్థాన్‌పై భారత్ శనివారం తీవ్ర విమర్శలు గుప్పించింది. భారతదేశ ప్రతినిధి సీమా పూజని ప్రత్యుత్తరమిచ్చే హక్కును పూర్తిగా వినియోగించుకున్నారు. పాకిస్థాన్‌లోని మతపరమైన మైనారిటీలపై హింస పెచ్చుమీరిందని వాస్తవాన్ని వివరించారు. "పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి ఈ ఆగస్టు ఫోరమ్‌ను భారత్‌పై ద్వేషపూరిత ప్రచారం కోసం దుర్వినియోగం చేయడానికి ఎంచుకున్నారు. ఈ రోజు పాకిస్థాన్‌లో ఏ మతపరమైన మైనారిటీ కూడా స్వేచ్ఛగా జీవించలేరు లేదా తమ మతాన్ని ఆచరించలేరు. మైనారిటీ మతస్తులు వారి విశ్వాసాన్ని పాటించినందుకు రాష్ట్రంచే హింసకు గురౌవుతోం"దని పూజని అన్నారు. పాకిస్థాన్‌లో బలవంతపు అదృశ్యాల అంశాన్ని హైలైట్ చేస్తూ, భారత ప్రతినిధి ఇలా అన్నారు, గత దశాబ్దంలో బలవంతపు అదృశ్యాలపై పాకిస్థాన్ సొంత విచారణ కమిషన్ 8,463 ఫిర్యాదులు అందుకుదని, బలూచ్ ప్రజలు ఈ క్రూరమైన విధాన భారాన్ని భరించారని, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సమాజ నాయకులు క్రమం తప్పకుండా అదృశ్యమవుతారని, వారు తిరిగి రానేరారని ఆమె ధ్వజమెత్తారు. పూజానీ పాకిస్థాన్‌లో క్రైస్తవుల పరిస్థితిపై మరింత తీవ్రంగా తప్పుపట్టారు. "క్రైస్తవ సమాజం పట్ల వ్యవహరిస్తున్న తీరు కూడా అంతే దారుణంగా ఉంది. ఇది తరచుగా క్రూరమైన దైవదూషణ చట్టాల ద్వారా లక్ష్యంగా ఉంది. ప్రభుత్వ సంస్థలు అధికారికంగా క్రైస్తవులకు పారిశుధ్య ఉద్యోగాలను రిజర్వ్ చేస్తా"యని భారత ప్రతినిధి చెప్పారు. 'ముస్లిమేతర తక్కువ వయస్సు గల బాలికలను దోపిడీ రాజ్యం, మరియు ఉదాసీన న్యాయవ్యవస్థ ద్వారా ఇస్లాంలోకి మారుస్తున్నారని. వారి ప్రార్థనా స్థలాలపై తరచుగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ హేయమైన విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడాలనుకునే వ్యక్తులపై రాజ్యం అణచివేత సాటిలేనిదని చెప్పారు.



## భారత్ పురోగతికి బిల్‌గేట్స్ ప్రశంస

వివిధ రంగాల్లో భారతదేశం పురోగతిని మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ప్రశంసించారు. ఆరోగ్యం, అభివృద్ధి, వాతావరణం వంటి రంగాల్లో భారతదేశం సాధిస్తున్న పురోగతిని మెచ్చుకున్నారు. ఆయన భారత్‌లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకున్నారు. మహమ్మారి కారణంగా గత మూడేళ్లుగా తాను పెద్దగా ప్రయాణించనప్పటికీ మోదీతో సన్నిహితంగా ఉన్నానని, ముఖ్యంగా కోవిడ్ వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం, భారతదేశ ఆరోగ్య వ్యవస్థల్లో పెట్టుబడులు పెట్టడం గురించి గేట్స్ చెప్పారు. కొత్త లైఫ్‌సేవింగ్ టూల్స్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, వాటిని డెలివరీ చేయడంలో భారతదేశం కూడా రాణిస్తోందని, దాని ప్రజారోగ్య వ్యవస్థ 2.2 బిలియన్ల కంటే ఎక్కువ కోవిడ్ వ్యాక్సిన్లను పంపిణీ చేసిందని ఆయన అన్నారు.

## కొత్త మసీదు బాబ్రీ కంటే పెద్దది : ఐఐసీఎఫ్



బాబ్రీ మసీదు-రామజన్మభూమి తీర్పులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, ధన్నీపూర్ మసీదు నిర్మాణానికి అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ తుది అనుమతి ఇచ్చింది. ఇండో-ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఒక మసీదు, ఆసుపత్రి, పరిశోధనా సంస్థ, కమ్యూనిటీ కిచెన్, లైబ్రరీ నిర్మిస్తుంది. ఈ మసీదు బాబ్రీ మసీదు కంటే పెద్దదిగా ఉంటుంది. ఒకప్పుడు అయోధ్యలో ఉన్న నిర్మాణ నమూనాలో ఉండదు.

# లంచం కేసులో జోక్యం చేసుకోను : యడియూరప్ప

లంచం కేసులో జోక్యం చేసుకునే ప్రశ్నే లేదని బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప స్పష్టంచేశారు. కర్ణాటక ఎమ్మెల్యే కుమారుడు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన నేపథ్యంలో లోకాయుక్త కేసు నమోదుచేసింది. ఆయన ఇంటివద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల నగదు లభించిన మాట విదితమే. ఈ విషయంలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్ ఇప్పటికే స్పష్టంచేసిన విషయాన్ని యడియూరప్ప గుర్తుచేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ, విచారణలో జోక్యం చేసుకునేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదని, చట్టపరమైన చట్రంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్న తరువాత దాని గురించి ఇకపై మాట్లాడనని చెప్పారు. బొమ్మయ్ రాజీనామా డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న నిరసనపై వ్యాఖ్యానించేందుకు యడ్యూరప్ప నిరాకరించారు. కాగా, ఈ కేసుకు సంబంధించి చన్నగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మాదాల్ విరూపాక్షప్పను అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు లోకాయుక్త వర్గాలు వివరించాయి. టెండర్ కేటాయించేందుకు రూ.40 లక్షల నగదును లంచంగా తీసుకుంటుండగా అతని కుమారుడు ప్రశాంత్ మాదాల్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ కేసులో విరూపాక్షప్పను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ప్రశాంత్ మాదాల్‌ను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ (కెఎస్‌డిఎల్) ఛైర్మన్‌గా ఉన్న విరూపాక్షప్ప తన పదవికి రాజీనామా చేసి, ఈ కేసులో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖండించారు.

## 18 మంది బంగ్లాదేశీయుల అరెస్టు



మహారాష్ట్రలోని థానే జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న 10 మంది మహిళలు సహా 18 మంది బంగ్లాదేశ్ పౌరులను పోలీసులు అరెస్టు చేశారు. పక్కా సమాచారం మేరకు నవీ ముంబై పోలీసులు ఘన్సోలీలోని బంగ్లాదేశ్ జాతీయులు వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న భవనంపై దాడి చేశారు. వ్యక్తులు వీసాలు, పాస్‌పోర్ట్‌లు వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా సుమారు సంత్సరం నుంచి స్థానికంగా నివసిస్తున్నారు.

# డేరాబాబాకు పెరోల్ ప్రమాదకరం : పంజాబ్

ఇద్దరు శిష్యులపై అత్యాచారం చేసిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు తరచూ పెరోల్ మంజూరు చేయడం వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పంజాబ్ ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. డేరా చీఫ్‌కు పెరోల్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీ పీసీ) పిటిషన్‌పై పంజాబ్ ప్రభుత్వం స్పందించిన తీరు, పిటిషన్‌కు హర్యానా ప్రభుత్వం ఇచ్చిన సమాధానానికి భిన్నంగా ఉంది. రామ్ రహీమ్ సింగ్‌కు పెరోల్‌ను సమర్థిస్తూ



హర్యానా ప్రభుత్వం పంజాబ్, హర్యానా హైకోర్టులో వాదిస్తూ, ఆయన హార్డ్‌కోర్ ఖైదీ నిర్వచనం కిందకు రారని, సీరియల్ కిల్లర్‌గా పేర్కొనలేమని తెలిపింది. జనవరి 20న డేరా చీఫ్‌కు 40 రోజుల పెరోల్ మంజూరైంది. ప్రస్తుత కేసులో డేరాబాబాకు గతేడాది అనేకసార్లు పెరోల్ మంజూరైంది.

## పెరుగుతున్న సముద్ర మట్టాలు



కొత్త పరిశోధన ప్రకారం, ఈ శతాబ్దంలో సముద్ర మట్టం పెరుగుదల కొన్ని ఆసియా మెగాసిటీలతో పాటు పశ్చిమ ఉష్ణమండల పసిఫిక్ దీవులు, పశ్చిమ హిందూ మహాసముద్రంపై అసమానంగా ప్రభావితం కావచ్చు. 2100 నాటికి సమాజం అధిక స్థాయిలో గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేయడం కొనసాగించినట్లయితే ముఖ్యంగా గణనీయమైన నష్టాలను ఎదుర్కొనే అనేక ఆసియా మెగాసిటీలను పరిశోధనా బృందం గుర్తించింది. వాతావరణ మార్పుల కారణంగా అంచనా వేసిన పెరుగుదలపై సహజ సముద్ర మట్టాల హెచ్చుతగ్గుల ప్రభావాలను అధ్యయనం పరిశీలించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సముద్ర మట్టం హాట్‌స్పాట్‌లను మ్యాపింగ్ చేయడం ద్వారా అలా చేసింది. ఈ అధ్యయనం నేచర్ క్లైమేట్ చేంజ్ అనే జర్నల్‌లో ప్రచురించబడింది. పెరుగుతున్న సముద్ర ఉష్ణోగ్రతలతో సముద్ర మట్టాలు పెరుగుతాయని శాస్త్రవేత్తలకు చాలాకాలంగా తెలుసు. సముద్ర మట్టం పెరుగుదల ప్రాంతీయంగా మారుతుందని అధ్యయనాలు సూచించాయి. ఎందుకంటే సముద్ర ప్రవాహాలలో మార్పులు ఈశాన్య యునైటెడ్ స్టేట్స్‌తో సహా కొన్ని తీరప్రాంతాలకు ఎక్కువ నీటిని మళ్లించే అవకాశం ఉంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

'ప్రపంచమంతా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో.. భారత్ లాంటి ఓ సృజనాత్మక, డైనమిక్ దేశాన్ని సందర్శించడం ఎంతగానో స్ఫూర్తి కలిగిస్తోంది. భారత్.. ఎంతో సమర్థమైన, భద్రమైన, అందుబాటు ధరల్లో ఉండే అనేక వ్యాక్సిన్లను పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేసింది. - బిల్‌గేట్స్



# ఇరాక్‌లో శతాబ్దపు దోపిడీ: 2.5 బిలియన్ డాలర్ల ఫ్రాడ్



బాగ్దాద్ - దేశంలోనే అతిపెద్ద అవినీతి కుంభకోణంలో ఒకటైన 2.5 బిలియన్ డాలర్ల ప్రజాధనాన్ని దొంగిలించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు మాజీ అధికారులకు ఇరాక్ న్యాయవ్యవస్థ శనివారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. బాగ్దాద్‌లోని ఒక దర్యాప్తు న్యాయమూర్తి 'మాజీ ప్రభుత్వానికి చెందిన నలుగురు సీనియర్ అధికారులకు అరెస్ట్ వారెంట్లు జారీ చేశారని ప్రభుత్వ అవినీతి నిరోధక సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మాజీ ఆర్థిక మంత్రి, మాజీ ప్రధాని ముస్తఫా అల్ కధేమీ బంధువులు సహా నలుగురు వ్యక్తులు దేశం వెలుపల నివసిస్తున్నారని అజ్ఞాత పరిస్థితిపై మాట్లాడిన ఏజెన్సీలోని ఒక అధికారి తెలిపారు. వారెంట్లలో అధికారుల పేర్లు లేవు. కానీ అధికారి ప్రకారం వారిలో మాజీ ఆర్థిక మంత్రి అలీ అల్లావి, క్యాబినెట్ డైరెక్టర్ రేడ్ జౌహి, వ్యక్తిగత కార్యదర్శి అహ్మద్ నజాతి, సలహాదారు ముష్రిక్ అబ్బాస్ ఉన్నారు. రాజకీయవేత్త, విద్యావేత్త అయిన అల్లావి గత ఏడాది ఆగస్టులో కుంభకోణం బయటపడినప్పుడు రాజీనామా చేశారు. 'శతాబ్దపు దోపిడీ'గా పేర్కొనదగిన ఈ కేసు, చమురు సంపన్నమైన ఇరాక్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇది గత పాలకుల అవినీతికి నిదర్శనమని విమర్శకులు అంటున్నారు. ఐదు కంపెనీలు క్యాష్ చేసిన 247 చెక్కుల ద్వారా 2021 సెప్టెంబర్

## నలుగురు మాజీ అధికారుల అరెస్టుకు వారెంట్

2021-2022 ఆగస్టు మధ్య కనీసం 2.5 బిలియన్ డాలర్ల సొమ్ము దోపిడీకి గురైంది. ఆ తర్వాత చాలామంది యజమానులు పరారీలో ఉన్న ఈ కంపెనీల ఖాతాల నుంచి నగదు రూపంలో నగదు డ్రా చేసుకున్నారు. నలుగురు వ్యక్తులు పన్ను అధికారులకు చెందిన మొత్తాలను అపహరించడాన్ని సులభతరం చేశారని ఆరోపణలకు గురయ్యారు. వారు కూడా ఆస్తుల స్తంభనకు లోబడి ఉంటారని ప్రకటన పేర్కొంది. దేశ ప్రస్తుత ప్రధాన మంత్రి మహమ్మద్ షియా అల్ సుదానీ అక్టోబర్ చివరిలో అవినీతిని అణిచివేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## 19న జపాన్ ప్రధాని రాక



టోక్యో - జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిడా ఈ నెల మూడోవారంలో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటిస్తారు. ఈ యేడాది గ్రూప్ 7 దేశాల సదస్సుకు అధ్యక్షత వహించాల్సిన నేపథ్యంలో ఆయన భారత్‌లో పర్యటించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన పర్యటన సమయంలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరుపుతారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో రెండు రోజులు జరిగిన గ్రూప్ 20 సదస్సుకు జపాన్ విదేశాంగ మంత్రి యోషిమాసా హయాషి హాజరు కాలేదు. గ్రూప్ 20 విదేశాంగ మంత్రుల సదస్సుకు జపాన్ తరపున అధికారిక హాజరు లేదు. ఈ నేపథ్యంలో జి 20 సదస్సు మూడు వారాల తరువాత కిషిడ భారత్‌కు రానున్నారు.

## 'నోబెల్' గ్రహీతకు పదేళ్లు జైలు

లండన్ - నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మానవ హక్కుల కార్యకర్త అలెస్ బిలియాట్స్కీకి బెలారస్‌లోని న్యాయస్థానం పదేళ్ల జైలు విధించింది. రష్యాకు గట్టి మిత్రుడైన అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో తన ప్రత్యర్థుల పట్ల హింసాత్మకంగా ప్రవర్తిస్తున్న నేపథ్యంలో దేశంలో మానవ హక్కులు, ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తున్న 60 ఏళ్ల బిలియాట్స్కీ అక్టోబర్‌లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అక్కడి ప్రభుత్వం బిలియాట్స్కీ వంటివారిపై వారిపై ఉక్కుపాదంతో అణచివేయాలని చూస్తోంది. కోర్టుకు హాజరు పరిచిన సమయంలో బిలియాట్స్కీ, ఆయన సహచరుల చేతులు వెనక్కి బంధించి ఉంచారు. 2021లో అరెస్టయిన , ఆయన అనుయాయులపై ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు ఫైనాన్సింగ్, డబ్బు అక్రమ రవాణా చేసినందుకు అభియోగాలు మోపారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు, అవి రాజకీయ ప్రేరేపితమని అన్నారు.

## బైడెన్‌కు క్యాన్సర్ కణజాలం తొలగింపు.

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చర్మ క్యాన్సర్ సంబంధిత చికిత్స జరిగింది. బైడెన్ ఛాతిపై గాయం రూపంలో ఉన్న క్యాన్సర్ కణజాలాన్ని వైద్యులు విజయవంతంగా తొలగించారు. ఫిబ్రవరిలో ఈ చికిత్స చేసినట్లు వెల్లడించారు. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగా ఛాతి చర్మం మీద ఓ కణతిని వైద్యులు గుర్తించారు. దానికి శరీర ఇతర భాగాలకు వ్యాపించే లక్షణం లేనప్పటికీ.. ముందు జాగ్రత్త చర్యగా వైద్యులు తొలగించారు. దీని గురించి బైడెన్ వ్యక్తిగత వైద్యుడు కెవిన్ ఓ కొనార్ ఇచ్చిన నివేదిక వివరాలను శ్వేతసౌధం వెల్లడించింది. అలాగే ఇకపై దీనికి సంబంధించి ఆయనకు ఎలాంటి చికిత్స అవసరం లేదని తెలిపింది.

## ఇంధన నిల్వ డిపోలో అగ్నిప్రమాదం 13 మంది సజీవదహనం

జకార్తా - ఇండోనేషియా రాజధాని జకార్తాలోని పెర్టామినా ప్లంపాంగ్ ఇంధన నిల్వ డిపో వద్ద శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 13 మంది సజీవదహనమయ్యారు. రాత్రి 8 గంటలకు (1.00 జీఎంటీ) సమయంలో ఇంధన పైపు నుంచి మంటలు చెలరేగాయి. అవి దాపున ఉన్న ఇళ్లకు వ్యాపించడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మొదట్లో మరణించిన వారి సంఖ్యను 17గా అధికారుల పేర్కొన్నప్పటికీ తరువాత దానిని 13కి సవరించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. ఘటనా స్థలి నంచి వందల మందిని తరలించారు. శుక్రవారం రాత్రి నుంచి శ్రమించగా శనివారం ఉదయానికి మంటలు అదుపులోకి వచ్చాయని ఉత్తర జకార్తా ఫైర్ ఫైటర్ అధికారి అబ్దుల్ వాహిద్ తెలిపారు. పెర్టమినాలో తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని పేర్కొన్నారు. 2021లో, పెర్టమినా బలోంగన్, సిలాకాప్‌లోని రిఫైనరీల్లో పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది.

## కొవిడ్ మూలాల గురించి మీకు తెలిసింది చెప్పండి




కరోనా ఈ వైరస్ ప్రపంచాన్ని వణికించింది. అడపాదడపా కేసులు వెలుగుచూస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి అదుపులోనే ఉంది. అయితే ఇది ఎక్కడి నుంచి పుట్టుకొచ్చి, ఇన్ని దేశాలకు పాకిందనే దానిపై కచ్చితమైన సమాచారం మాత్రం ఇంతవరకు లభించలేదు. ఈ వైరస్ చైనా ల్యాబ్ నుంచే లీక్ అయిందని తొలి నుంచీ అనుమానాలు వ్యక్తమవ్వగా.. దానిపై అమెరికా ఇటీవల మరో నివేదిక ఇచ్చింది. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందించింది. కొవిడ్ -19 మూలాల గురించి తెలిసిన సమాచారాన్ని తమతో పంచుకోవాలని డబ్ల్యూహెచ్‌వో అన్ని దేశాలను కోరింది.
'కరోనా మూలాల గురించి ఏ దేశం వద్ద అయినా సమాచారం ఉంటే.. దానిని ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ సైన్స్ సంస్థలకు వెల్లడించాలి. ఇది అత్యావశ్యకం. దీనిని సేకరించేది ఏ ఒక్కరినో నిందించడానికి కాదు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ముందస్తుగా ఎదుర్కొనే ప్రయత్నంలో భాగంగానే ఈ సమాచారాన్ని కోరుతున్నాం. కరోనా మూలాన్ని గుర్తించేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదిలేయదు' అని ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ అన్నారు.
ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ జన్మస్థానం చైనా లో ఓ ల్యాబ్ నుంచే జరిగిందని అమెరికాకు చెందిన ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఇటీవల ఓ నివేదికలో పేర్కొంది. ఈ సంస్థ కొత్తగా సేకరించిన నిఘా సమాచారం మేరకు ల్యాబ్ లీక్‌పై ఓ నిర్ణయానికి వచ్చింది. ది ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నత స్థాయి నిపుణులు ఉండటంతో ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకొంది. అమెరికాలో జాతీయ పరిశోధనశాలలను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంటుంది. వీటిల్లో కొన్ని అత్యున్నత స్థాయి జీవ పరిశోధనలు చేస్తున్నాయి. అయితే ఎప్పటిలాగే ఈ నివేదికను చైనా తీవ్రంగా ఖండించింది. ఇదొక దుష్ప్రచారం అని కొట్టిపారేసింది.

## భూకంప బాధితులకు ఇండో అమెరికన్ నిధి సేకరణ

వాషింగ్టన్- టర్కీ సిరియాలోని భూకంప బాధితుల కోసం అమెరికాలోని భారతీయ అమెరికన్లు 300,000 డాలర్లకు పైగా సేకరించారు. అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (ఏఏపీఐ) మాజీ అధ్యక్షుడు డాక్టర్ హేమంత్ పటేల్ నేతృత్వంలోని అనేకమంది ప్రముఖ భారతీయ అమెరికన్లు నిర్వహించిన నిధుల సేకరణలో సంఘం 230,000 డాలర్ల కంటే ఎక్కువ సేకరించింది. న్యూజెర్సీలో వారాంతంలో సేకరించిన సమయంలో అమెరికాలోని టర్కిష్ రాయబారి మురాత్ మెర్కాన్, న్యూయార్క్‌లోని టర్కిష్ కాన్సుల్ జనరల్ రేహాన్ ఓజ్‌గర్ హాజరయ్యారు. దీనిలో వారు భూకంపం బారిన పడిన ప్రజలకు ఉదారంగా మద్దతు ఇచ్చినందుకు భారతీయ అమెరికన్ సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# సాంకేతికం

యూట్యూబ్‌లో ఏదైనా వీడియో చూస్తున్నప్పుడు అందులోని ఓ సీన్, సన్నివేశం చూడాలనుకుంటే ఆ పదాన్ని వీడియోలో కుడివైపు కింద ఉండే సెర్చ్‌బార్‌లో టైప్ చేస్తే దానికి సంబంధించిన విజువల్స్ వస్తాయి.

# స్పామ్ మెసేజ్‌లకు చెక్..

## ఇకపై సైబర్ నేరగాళ్ల మోసాలు చెల్లవు

ఇంట్లో ఉంటూనే ప్రతిరోజు వేలల్లో సంపాదించుకోండి, కేవైసీ అప్‌డేట్ చేసుకోకపోతే మీ కార్డు బ్లాక్ అవుతుంది. లాంటి మెసేజెస్‌తో విసిగిపోతున్నారా? త్వరలో మీకు ఈ పీడ విరగడకానున్నది. ఏది స్కామ్, ఏది స్పామ్? దేన్ని నమ్మాలో తెలియక మోసపోతున్న సెల్‌ఫోన్ వినియోగదారులకు ఊరట కలిగించే వార్త ఇది. సెల్‌ఫోన్‌కు వచ్చే ఇలాంటి స్పామ్ మెసేజ్‌లను కట్టడి చేసే కొత్త టెక్నాలజీ అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఐటీ కంపెనీ ఈ మేరకు సాఫ్ట్‌వేర్‌ను ఆవిష్కరించింది. సోమవారం స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరిగిన ప్రపంచస్థాయి సదస్సులో హైదరాబాద్‌కు చెందిన తాన్లా అనే ఐటీ కంపెనీ వైజ్‌లీ ఏటీపీ పేరుతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ పనితీరును ప్రదర్శించింది. దీనిద్వారా 99 శాతం స్పామ్,ఫిషింగ్ మెసేజ్‌లను కట్టడి చేయవచ్చని నిరూపితమైంది. త్వరలో ఇది అందుబాటులోకి రానున్నది. నిత్యం వివిధ రకాల మెసేజ్‌లు పంపిస్తూ బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు సైబర్ నేరగాళ్లు. వ్యక్తిగత సమాచారం దొంగిలిస్తూ ప్రపంచవ్యాప్తంగా వేల కోట్లు దోచేస్తున్నారు. వైజ్‌లీ ఏటీపీతో ఇలాంటి మోసాలకు చెక్‌పెట్టొచ్చని తాన్ల కంపెనీ భరోసానిస్తున్నది. 'తాన్లా'.. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న క్లౌడ్ కమ్యూనికేషన్ కంపెనీ. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను జోడించి యూజర్ ఎండ్ టు ఎండ్ అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది.




సెల్‌ఫోన్లకు వచ్చే అనుమానిత మెసేజ్‌లను గుర్తించే వైజ్‌లీ ఏటీపీ ఎండ్ టు ఎండ్ ఫిషింగ్ ప్రొటెక్షన్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇది ఫోన్లకు వచ్చే స్పామ్ మెసేజ్‌లను నిరోధిస్తుంది. విశ్వసనీయ బ్రాండ్‌లు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు గ్లోబల్ యాంటి ఫిషింగ్ ప్లాట్‌ఫామ్‌గా ఏటీపీని ఉపయోగించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాల వల్ల 55 బి లియన్ డాలర్ల నష్టం వాటిల్లుతున్నదని గ్లోబ ల్ యాంటీ స్కామ్ అలయెన్స్ వెల్లడించిం ది. తాన్లా అందుబాటులోకి తెచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్ సెల్‌ఫోన్లకు వచ్చే అనుమానిత మెసేజ్‌ల సమాచారాన్ని ఆయా ఫోన్ల నెట్‌వర్క్ ప్రొవైడర్లకు, గూగుల్, వాట్సాప్, దర్యాప్తు ఏజెన్సీల దృష్టికి తీసుకొస్తుంది. దీంతో పాటు వినియోగదారులను అప్రమత్తం చేస్తుంది.

### సలహాలు



### ఒక్క సెట్టింగ్‌తో స్పామ్‌కాల్స్ బ్లాక్ చేయండి

స్టెప్ 1: మీ అండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో కాల్స్ చేసేందుకు ఫోన్ యాప్‌ని ఓపెన్ చేసి పైన మూడు చుక్కలపై క్లిక్ చేయండి.
స్టెప్ 2: సెటింగ్స్ ఆప్షన్‌పై క్లిక్ చేసి, స్పామ్ అండ్ కాల్ స్క్రీన్ ఆప్షన్‌పై నొక్కండి.
స్టెప్ 3: సీ కాలర్ & స్పామ్ ఐడి ఆప్షన్ ఆఫ్ చేస్తే ఆన్ చేయండి.
ఈ ఆప్షన్స్ మీకు పని చేయకపోతే అండ్రాయిడ్ యూజర్లు కాల్స్ స్పామ్‌గా గుర్తించవచ్చు, కొన్ని సెట్టింగ్‌లను మార్చడం ద్వారా వాటిని మాన్యువల్‌గా బ్లాక్ చేయవచ్చు.
స్టెప్ 1: మీ అండ్రాయిడ్ ఫోన్‌లో ఫోన్ యాప్‌ని తెరవండి.
స్టెప్ 2: ఇక్కడ రీసెంట్ ట్యాబ్‌పై నొక్కండి. ఇప్పుడు మీరు స్పామ్‌గా రిపోర్ట్ చేయాలనుకుంటున్న కాల్‌పై క్లిక్ చేయండి.
స్టెప్ 3: తర్వాత బ్లాక్ లేదా రిపోర్ట్ స్పామ్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

### గాడ్జెట్స్



**Realme GT 2 Pro..** ఈ ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీని కెమెరా ప్రధాన లెన్స్ 50 మెగాపిక్సెల్స్, హ్యాండ్‌సెట్ 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 2 మెగాపిక్సెల్ మైక్రోస్కోప్ లెన్స్‌తో వస్తుంది. ఈ ఫోన్ సెల్ఫీ కోసం 32-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాను కలిగి ఉంది.




**Samsung Galaxy S22 Plus..** 5G 8GB RAM, 128GB స్టోరేజ్‌తో అన్ని కలర్ వేరియంట్‌లలో ఉంది. 50-మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 3X ఆప్టికల్ జూమ్‌తో కూడిన 10-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ కూడా ఉన్నాయి. సెల్ఫీ కోసం 10 మెగాపిక్సెల్ కెమెరా ఉంది.



**ఐఫోన్ 13..** 12 మెగా పిక్సెల్స్, అల్ట్రా వైడ్ కెమెరాను అందిస్తోంది. ఈ ఐఫోన్‌లో, వినియోగదారులకు ఫోటోగ్రాఫిక్ స్టైల్, స్మార్ట్ హెచ్‌డిఆర్ 4, నైట్ మోడ్, 4కె డాల్బీ విజన్ హెచ్‌డిఆర్ రికార్డింగ్ వంటి గొప్ప ఫీచర్లు అందించబడ్డాయి. సెల్ఫీ కోసం 12-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

**Google Pixel 7..** ఈ ఫోన్ కెమెరా ఫీచర్స్ అదుర్స్ అని చెప్పాలి. ఫోన్ కెమెరా, మంచి పెర్ఫార్మెన్స్ ప్రాసెసర్, అద్భుతమైన ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ కెమెరా ఐఫోన్ కెమెరాకు చాలా పోటీని ఇస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీనిలో 50-మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్-యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్, 2-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్-యాంగిల్ కెమెరా ఉంది.





**Oppo ఫైండ్ X5 ప్రో..** ఈ స్మార్ట్‌ఫోన్‌లో అత్యుత్తమ కెమెరా సెటప్ ఇవ్వడం జరిగింది. ఇది అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పని చేస్తుంది. మంచి క్లారిటీతో ఫోటో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్ కెమెరా, 50 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 13 మెగాపిక్సెల్ టెలిఫోటో కెమెరా ఉన్నాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



సినిమాలో వరుణ్‌తేజ్ సరసన అందాల భామ మానుషి చిల్లర్ నాయికగా ఎంపికైంది. ఆ విషయాన్ని ప్రత్యేక వీడియో ద్వారా వెల్లడించాయి నిర్మాణ సంస్థలు. 2017 మిస్ యూనివర్స్‌గా నిలిచిన మానుషి, 'సామ్రాట్ పృథ్వీరాజ్' చిత్రంతో సినీ ప్రయాణం ప్రారంభించింది.



**10** 'అమిగోస్' సినిమా ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 10నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది.



## నేర్చుకోవాల్సింది ఇంకా ఎంతో ఉంది : ప్రియాంక చోప్రా

ప్రియాంక చోప్రా పాటలు రాసి, ఆలపించి 'ఇన్ మై సిటీ', 'ఎగ్జాటిక్' అనే రెండు సోలో ఆల్బమ్స్ రిలీజ్ చేసింది. సంగీతంలో తాను నేర్చుకోవాల్సింది ఇంకా ఎంతో ఉందని, ఆ సాధన, అభ్యాసం చేయకుండా ఇకపై ఆల్బమ్స్ రూపొందించకూడదని నిర్ణయించుకున్నట్లు ప్రియాంక చోప్రా వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ 'మనకు ఇష్టమైన కొన్ని పనుల మీద సమయం వెచ్చిస్తుంటాం. వాటి మీద ఆసక్తి ఉన్నా, కొన్నిసార్లు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. సంగీతంలో నేను తెలుసుకోవాల్సింది చాలా ఉంది. నేర్చుకున్నది సరిపోకే నా ఆల్బమ్స్ ఆశించిన స్పందన తీసుకురాలేకపోయాయి. నటిగా నా సినిమాల మీద దృష్టి సారించాల్సిన ఒత్తిడి ఉంది. అందుకే మ్యూజిక్ ఆల్బమ్స్ నుంచి కొంత విరామం తీసుకుంటున్నా' అని చెప్పింది. ప్రస్తుతం ప్రియాంక హిందీలో 'సిటాడెల్' అనే వెబ్ సిరీస్‌తో పాటు 'జీలే జరా' అనే మరో చిత్రంలో నటిస్తున్నది.



## నాటు నాటు పాటను ఎంజాయ్ చేసిన కొరియా సింగర్

నాటు నాటు..' పాటకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ బీట్‌కే చిన్నా, పెద్దా తేడా లేకుండా స్టెప్పులేసి నెట్టింట తెగ సందడి చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి దక్షిణ కొరియా మ్యూజిక్ బ్యాండ్ 'బీటీఎస్' సింగర్ జంగ్‌కుక్ వచ్చి చేరారు. ఇటీవల అభిమానులతో లైవ్ నిర్వహించిన జంగ్‌కుక్ .. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు..' పాటను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. తన సీటులో కూర్చొనే నాటు నాటుకు సరదాగా స్టెప్పులేస్తూ కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన 'ఆర్ఆర్ఆర్' టీం తాజాగా స్పందించింది. 'జంగ్‌కుక్ టన్నుల కొద్దీ ప్రేమాభిమానాన్ని పంపిస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

# క్రీడలు



భారత్, ఆస్ట్రేలియా 4వ టెస్ట్ మ్యాచ్ మార్చి 9వ తేదీ నుంచి జరగనుంది.



## భారత బ్యాటర్లతో పిచ్ ఆడుకుంది: సునీల్ గావస్కర్

ఆస్ట్రేలియాతో మూడో టెస్టులో టీమ్‌ఇండియా బ్యాటర్ల మెదళ్లతో పిచ్ ఆడుకుందని దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ అన్నాడు. "తమ ప్రతిభకు బ్యాటర్లు న్యాయం చేయలేదు. పరుగులు చేయలేకపోతున్నప్పుడు బ్యాటింగ్‌లో కాస్తంత అస్థిరత కనిపిస్తుంది. భారత బ్యాటర్లు వికెట్లు ముందుకొచ్చి ఆడలేకపోయారు. తమపై ఆధిపత్యం ప్రదర్శించే అవకాశాన్ని పిచ్‌కు ఇచ్చారు. దీంతో రెండు ఇన్నింగ్స్‌లలో భారత బ్యాటర్ల మెదళ్లతో పిచ్ ఆడుకుంది" అని గావస్కర్ పేర్కొన్నాడు.

### నేటి మ్యాచ్‌లు

ఆర్సీబీ ఉమెన్స్ x ఢిల్లీ క్యాపిటల్స్ ఉమెన్స్
(మ.3.30 నుంచి)

# మూడో టెస్టులో భారత్ ఓటమి కంగారూలకు డబ్ల్యూటీసీ బెర్త్



అద్భుతాలు జరుగలేదు.. పరాజయం తప్పలేదు! స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై మనవాళ్లు సంచలనం సృష్టిస్తారేమో అనుకున్న అభిమానుల ఆశలపై కంగారూలు నీళ్లు చల్లారు. ఫలితంగా బోర్డర్-గవాస్కర్ మూడో టెస్టులో టీమ్‌ఇండియా ఓటమి మూటగట్టుకుంది. స్వల్ప లక్ష్యఛేదనలో తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయిన ఆసీస్.. ఆ తర్వాత రోహిత్ సేనకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా లాంఛనాన్ని ముగించి.. దర్జాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు దూసుకెళ్లింది. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన ఆస్ట్రేలియా.. 'బోర్డర్-గవాస్కర్' సిరీస్‌లో బోణీ కొట్టింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలై ట్రోఫీ చేజార్చుకున్న ఆసీస్.. శుక్రవారం ముగిసిన మూడో టెస్టులో 9 వికెట్ల తేడాతో టీమ్‌ఇండియాపై ఘనవిజయం సాధించింది. 76 పరుగుల లక్ష్యఛేదనకు మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కంగారూలు.. 18.5 ఓవర్లలో పని పూర్తి చేశారు. ట్రావిస్ హెడ్ (53 బంతుల్లో 49 నాటౌట్‌ 6 ఫోర్లు, ఒక సిక్సర్), మార్నస్ లబుషేన్ (28 నాటౌట్) రాణించారు. తొలి ఓవర్‌లోనే ఉస్మాన్ ఖవాజా (0) వికెట్ పడగొట్టిన అశ్విన్ ఆశలు రేపినా.. కంగారూలు పట్టుదల ప్రదర్శించారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 11 వికెట్లు పడగొట్టిన లియాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో ఆసీస్ నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించగా.. భారత అవకాశాలు క్లిష్టమయ్యాయి. సిరీస్‌లో భాగంగా ఈ నెల 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా ప్రారంభం కానున్న నాలుగో టెస్టులో విజయం సాధిస్తే.. రోహిత్ సేన డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోవడంతో పాటు ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరనుంది. ఒకవేళ ఓడినా అవకాశాలు ఉన్నా.. శ్రీలంక-న్యూజిలాండ్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సి ఉంటుంది.

# టిడిపి తోనే బడుగులకు రాజకీయ సాధికారత

- టిటిడిపి అధ్యక్షుడు కాసాని



రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం నాడు ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్, బిజెపి, అమ్ అద్మీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరగా వీరికి పార్టీ కండువాలను కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఒక్క హైదరాబాద్ నగరం నుంచే రావడానికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయంలో వేసిన పునాదేనని అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని ఎన్టీఆర్ కల్పించారని చెప్పారు. టీడీపీ వల్లనే తమకు మేలు జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని చెప్పారు.

# ఎంపి స్థానాల వారీగా పరిశీలకుల నియామకం

ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంతో పాటు సభ్యత్వాలను ముమ్మరం చేసే దిశగా టిటిడిపి కసరత్తు చేస్తోంది. టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆ దిశగా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. తెలంగాణ లో పార్లమెంటరీ నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించారు. తెలంగాణ లోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు నియమించిన పరిశీలకుల వివరాలను శనివారం పత్రికలకు విడుదల చేశారు. నిజామాబాద్ కు రావుల చంద్రశేఖరరెడ్డి, చేవెళ్లకు బక్కాని నర్సింహులు, హైదరాబాద్ కు అరవింద కుమార్ గౌడ్, ఖమ్మం కు కాట్రగడ్డ ప్రసూన, నల్గొండకు బంటు వెంకటేశ్వర్లు, కరీంనగర్ కు నన్నూరి నర్సిరెడ్డి, మల్కాజ్ గిరికి జ్యోత్స్న తిరునగరి, సికింద్రాబాద్ కు సామా భూపాల్ రెడ్డి, వరంగల్ కు బండి పుల్లయ్య, మహబూబాబాద్ కు అజ్మీరా రాజు నాయక్, మెదక్ కు ఎ కె గంగాధర్, నాగర్కర్నూలు కు జక్కిలి ఐలయ్య యాదవ్, జహీరాబాద్ కు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, భువనగిరి కి తాళ్లూరి జీవన్ కుమార్, పెద్దపల్లి కి వెంజల్ల కిషోర్ బాబు, ఆదిలాబాద్ కు కనగాల సాంబశివరావు, మహబూబ్ నగర్ కు నిరంజన్ ముదిరాజ్ లను పరిశీలకులుగా నియమించారు.



శేరిలింగంపల్లి డివిజన్ కోఆర్డినేటర్ ఏరువ సాంబశివ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.



ఆసిఫాబాద్ నియోజకవర్గ రేబ్బన మండల కేంద్రంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ కోఆర్డినేటర్ పెరుగు ఆత్మారాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో గుల్లపల్లి ఆనంద్, విజయ్, బోల్కర్ సాయిరాం, కొత్వాల్ శ్రీనివాస్, పోదం సంతోష్ , రవీందర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇవన్నీ మోసపు సమ్మిట్లు: ధర్మవరం సుబ్బారావు

టీడీపీ నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పలు ఇంజనీరింగ్ కాలేజీలలో కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసారు. ఫేక్ కంపెనీల జోకర్ జగన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ మోసం చేసేందుకే ఒక ఫేక్ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌కి తెరలేపారు 10వ తరగతి తప్పిన మన జగన్ మోసపు రెడ్డి. భోజనాల కోసం కొట్టుకున్న పెట్టుబడిదారులు, రాష్ట్రం పరువు తీయడం తప్ప, ఈ బగోస్ సమ్మిట్ వళ్ల ఎటువంటి ఉపయోగం లేదు అని పట్టభద్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులు డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్, కె.భాస్కర్, వి.చంద్ర, సిద్ధకళ, చంద్రశేఖర్ అద్దంకి, పెక్కూరు రమేష్ , సీమకుర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇదేం ఖర్మ రాష్ట్ర ప్రజలకు అంటూ నెత్తి నోరు బాదుకుంటున్నారని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు పేర్కొన్నారు. రాజుపాలెం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం "ఇదేం ఖర్మరా, మన రాష్ట్రానికి" అంటూ మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు సారథ్యంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి పెద్దిరాజు, ఆళ్ళ అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, కటకం అమర వెంకటకృష్ణ, లంకా వీరయ్య , మెర్రెబోయిన వెంకటాప్పయ్య, జంగం నరసింహారావు,సకినాల వాలిరాజు, చొక్కా శ్రీనివాసరావు, లెబాకుల బ్రహ్మం, పోలూరి వెంకటేశ్వర్లు, వాసా వెంకటేశ్వర్లు, కనడం వెంకట్రావు, తుమ్మల జాన్సన్,చెవుల ఆదినారాయణ, శ్రీనివాసమూర్తి, దుడుకు మల్లికార్జునరావు,సకినాల ధర్మరాజు,గంగాధర వెంకట్రావు, తెలుగు యువత షైక్ అల్లభక్షు,నర్రా రమేష్, మాజీ ఎంపీపీ గుత్తా వెంకట్రావు,తమాటం వీరయ్య, ఓర్చు శ్రీహరి,సనగపుల నరసింహారావు, దుడ్డు అప్పారావు,కస్థల దాసు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, అన్నదాసు వెంకటరామయ్య, గంగూరి వెంకటరావు, మారెళ్ళ మల్లేశ్వరావు , జంకా లోకేశ్వరావు, దేవతి ప్రసాద్ , వెంకటరావు కార్యకర్తలు నాయకులు పాల్గున్నారు.

# మిస్బా కుటుంబానికి టిడిపి అండగా వుంటుంది

- నారా లోకేష్ వెల్లడి



"గతంలో ఎప్పుడూ ఇన్ని దారుణాలు చూడలేదు. ఎంతో భవిష్యత్తు ఉన్న మిస్బా ఆత్మహత్య చేసుకుంది. డాక్టర్ కావాలని కలలు కన్న మిస్బాని వైసిపి నేతలు అన్యాయంగా చంపేసారు. మీ కుటుంబానికి నేను అండగా ఉంటా. మీకు న్యాయం జరిగేలా నేను పోరాడతా. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిస్బా ఆత్మహత్యకు కారణం అయిన వారిని శిక్షిస్తాం. " అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం పుంగనూరు నియోజకవర్గం కల్లూరులో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నా మిస్బా కుటుంబ సభ్యులు లోకేష్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. వైసిపి నాయకుల వేధింపుల కారణంగానే తమ కుమార్తె మిస్బా ఆత్మహత్య చేసుకుంది అంటూ లోకేష్ వద్ద ఆమె తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకున్నారు . మిస్బా బాగా చదువుకునేది, క్లాస్ ఫస్ట్ వచ్చేది. వైసిపి నాయకుడు కుమార్తె కి సెకెండ్ ర్యాంక్ వచ్చిందని ప్రిన్సిపల్ పై ఒత్తిడి చేసి మా కుమార్తెకు టిసి ఇచ్చి బయటకి పంపేశారు అంటూ మిస్బా తల్లి నసీమా, తండ్రి వజీర్ అహ్మద్‌లు జరిగిన అన్యాయాన్ని లోకేష్ కి వివరించారు. ఆ రోజు నుండి మేము న్యాయం కోసం పోరాడుతున్నామన్నారు. కనీసం వైసిపి నాయకుడు సునీల్ ని అరెస్ట్ కూడా చెయ్యలేదని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి మాకు న్యాయం చేస్తామని హామీఇచ్చి ఏడాది గడుస్తున్నా మాకు న్యాయం జరగలేదన్నారు. మా కుమార్తె కు జరిగిన అన్యాయం మరే బిడ్డకు జరగకూడదన్నారు. "మిస్బా పేరుతో కాంప్లెక్స్ కట్టి అందులో ఒక షాపు మాకు ఇస్తాం అని హామీ ఇచ్చారు. షాపు పెట్టుకోడానికి 5 లక్షలు సహాయం చేస్తామని నమ్మించారు. మిస్బా తమ్ముడు నిజాముద్దీన్ ని చదువుకు సహాయం చేస్తామని అన్నారు.సునీల్ ని శిక్షిస్తామని హామీ ఇచ్చారు. పెద్దిరెడ్డి



ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు." అని వారు వివరించారు. పలమనేరులో ఉంటే చంపేస్తాం అని బెదిరిస్తే పుంగనూరు వచ్చి బంధువుల ఇంట్లో తల దాచుకున్నామని చెప్పారు. న్యాయం చెయ్యమని మంత్రి పెద్దిరెడ్డిని అనేక సార్లు కలిసినా మాకు న్యాయం జరగలేదన్నారు. పైగా మిమ్మల్ని కలిస్తే చంపేస్తాం, ఊర్లో ఉండనివ్వం అంటూ బెదిరించారని చెప్పారు. లోకేష్ ని కలిస్తే ఇంట్లో సామాన్లు బయట పడేస్తాం ఇతర రాష్ట్రాలకు వెళ్లి బ్రతకాల్సిందే అంటూ బెదిరించారని తెలిపారు. మాకు పెద్ది రెడ్డి నుండి ప్రాణహాని వుందన్నారు. మమ్మల్ని కాపాడండి అంటూ మిస్బా తల్లిదండ్రులు. లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.